aruhi
aruhi group
BBTV
BBTV TELUGU

www.mahaaprabha.com

నమస్తే
మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

సోమవారం
2-11-2026
సంపుటి : 01 సంచిక : 220 పేజీలు : 08 వెల : ₹ 5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ NAMASTEY MAHAAPRABHA TGTEL/26/A0738 mahaaprabha.com Email : info@mahaaprabha.com

చివరి టీ20లో భారత్‌కు ఓటమి!

- ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ అర్ధశతకాలు వృథా
- 191 పరుగులు చేసిన టీమిండియా
- సీఫర్ట్ విధ్వంసం.. 93 పరుగులతో చెలరేగిన కివీస్ ఓపెనర్
- ఫిలిప్స్ అజేయ అర్ధశతకం.. 65 పరుగులతో కీలక ఇన్నింగ్స్
- 12 బంతులు మిగిలుండగానే న్యూజిలాండ్ ఘన విజయం
- ఏడు వికెట్ల తేడాతో భారత్‌పై కివీస్ గెలుపు
- సిరీస్‌లో 332 పరుగులతో ఫిలిప్స్ అరుదైన ఘనత
- ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2తో ముగించిన న్యూజిలాండ్

ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ అర్ధశతకాలతో భారత్ భారీ స్కోరు సాధించినా.. న్యూజిలాండ్ ధాటికి చివరి టీ20లో ఓటమి తప్పలేదు. టిమ్ సీఫర్ట్ (93), గ్లెన్ ఫిలిప్స్ (65) విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత బౌలర్లను చిత్తు చేయగా, కివీస్ 17.6 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇప్పటికే సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమిండియాకు ఆఖరి మ్యాచ్‌లో ఓటమి ఎదురైంది.


03


03

‘10 నిమిషాల్లో మీ అణుశక్తిని అంతం చేస్తాం’

- ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- అణు సామర్థ్యాన్ని ఇప్పటికే నిర్వీర్యం చేశామని వ్యాఖ్య
- మరో ఒకటి, రెండు స్థావరాలపై చర్యలు మిగిలాయన్న అమెరికా అధ్యక్షుడు
- ఆ పని పూర్తి చేయడానికి పది నిమిషాలు చాలని ప్రకటన
- ఈ వారంలో ఇరాన్‌పై దాడి చేసే అవకాశం ఉందని వెల్లడి
- ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
- ఇరాన్ విశ్వసనీయమైన దేశం కాదంటూ విమర్శ
- ఖమేనీ హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర ఉత్కంఠ

సీఈసీ జ్ఞానేశ్‌కు జైలు తప్పదు!

మోదీ, అమిత్ షాపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

న్యూఢిల్లీ నవంబర్ 1 మహాప్రభ

ఓట్ల చోరీ వ్యవహారంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించి, జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు వ్యతిరేకంగా ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన

-మిగతా 3 లో



- 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని రాహుల్ ఆరోపణ
- ఓటు చోరీ సాధారణ నేరం కాదు.. దేశద్రోహంతో సమానం
- ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని ధ్వంసం కానివ్వం
- ప్రతి భారతీయుడి గొంతుకే మాకు ముఖ్యం
- దేశ వ్యవస్థలన్నీ ముగ్గురి చేతుల్లో ఉండటానికి వీల్లేదు
- బీజేపీ పాలనలో అదానీ చేతుల్లోకి అన్ని రంగాలు: రాహుల్
- ఓట్ల తొలగింపుపై ఇండియా కూటమి నేతల ధ్వజం





ఏపీలో ముగిసిన స్థానిక ఎన్నికలు

- 92 పట్టణ స్థానిక సంస్థల్లో ముగిసిన పోలింగ్
- క్యూలో ఉన్న ఓటర్లకు రాత్రి 7.30 గంటల వరకు అవకాశం
- మంగళవారం ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన
- విజయవాడ 55వ డివిజన్‌లో బ్యాలెట్ గుర్తుల తారుమారుతో ఆలస్యం
- ఏలేశ్వరం మున్సిపాలిటీలో బ్యాలెట్ పేపర్ల మార్పుపై కలకలం
- పులివెందులలో జగన్ కాన్వాయ్ వద్ద వైసీపీ కార్యకర్తల ఆందోళన
- 70 బూత్‌ల్లో ఏజెంట్లను అడ్డుకున్నారని వైసీపీ ఆరోపణ
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని చంద్రబాబు ప్రభుత్వంపై జగన్ విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 1 మహాప్రభ

ఆంధ్రప్రదేశ్‌లో 92 పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ఆదివారంతో ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా వెల్లడించారు. సాయంత్రం 5 గంటల్లోపు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్న ఓటర్లకు రాత్రి 7.30 గంటల వరకు ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. విజయవాడలోని 55వ డివిజన్‌లో బ్యాలెట్ పేపర్‌పై గుర్తులు తారుమారు కావడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైందని పేర్కొన్నారు. మిగతా ప్రాంతాల్లో పోలింగ్ ముగియడంతో బ్యాలెట్ బాక్సులను భద్రత

-మిగతా 3 లో


03

దేశంలో 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు!

- 2011--2023 మధ్య పేదరికం నుంచి బయటపడిన కోట్లాది మంది
- ప్రపంచ బ్యాంకు నివేదికను ఉటంకించిన ప్రధాని మోదీ
- దేశంలో తీవ్ర పేదరికం దాదాపు 90 శాతం తగ్గిందని వెల్లడి
- గతంలో నలుగురిలో ఒకరికి పైగా.. ఇప్పుడు 38 మందిలో ఒక్కరే



రేవంత్‌రెడ్డికి హాలిడే చెబితే లొల్లి పోదా?

- కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాలకూ హాలిడే..
- క్రాప్ హాలిడే నుంచి రైతుబంధు వరకు అన్నింటికీ విరామమేనా?
- కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసుకుంటేనే తెలంగాణకు ప్రశాంతత
- కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆరోపణ
- ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీపై విమర్శలు
- బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు గాయబ్
- తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్లు శిక్ష అనుభవించాల్సిందే
- రైతుబంధు వేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా వరుస సభలు నిర్వహిస్తామని హెచ్చరిక
- ఆదిలాబాద్‌లో నిర్వహించిన రైతు గర్జన సభలో కేటీఆర్

ఆదిలాబాద్ నవంబర్ 1 మహాప్రభ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని రంగాలు సంక్షోభంలోకి వెళ్లాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. క్రాప్ హాలిడే, ఫీజు రీయింబర్స్‌మెంట్ హాలిడే, పవర్ హాలిడే, నిర్మాణ రంగానికి హాలిడే, పరిశ్రమలకు హాలిడే, ఐటీ రంగానికి హాలిడే.. చివరకు రైతుబంధుకు కూడా హాలిడే ప్రకటించారని ఎద్దేవా చేశారు. ఆదిలాబాద్‌లో నిర్వహించిన రైతు గర్జన సభలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇన్ని హాలిడేలు ఎందుకని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డికి హాలిడే చెబితే రాష్ట్రంలో లొల్లి పోయి ప్రశాంతత వస్తుందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే తెలంగాణలో ప్రశాంత వాతావరణం తిరిగి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుంటే, కేంద్రంలోని

-మిగతా 3 లో

03

50% మందికి వర్క్‌ఫ్రమ్ హోమ్!

- ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు కొత్త నిబంధనలు
- జనవరి 31, 2027 వరకు ఆంక్షలు అమలు
- నో పీయూసీ.. నో పెట్రోల్
- బీఎస్-4 ప్రమాణాలు లేని బయటి రాష్ట్రాల వాహనాలకు నో ఎంట్రీ
- దుమ్ము రేపే కూల్చివేతలు, నిర్మాణ పనులపై నిషేధం
- ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో 50 శాతం మందికి ఇంటి నుంచే పని
- కాలుష్య నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

బీహార్ టీచర్లకుజీన్స్, టీషర్టులపై నిషేధం!

- ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందికి ప్రభుత్వ ఆదేశాలు
- విధులకు ఫార్మల్ దుస్తులతోనే హాజరుకావాలని స్పష్టీకరణ
- అక్టోబర్ 30న ఉత్తర్వులు జారీ
- పాఠశాల ప్రాంగణాల్లో డీజేలు, డిస్కో డ్యాన్స్‌లపై ఆంక్షలు
- ప్రత్యేక రోజుల్లోనే క్రమశిక్షణతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతి
- గతంలో ఇచ్చిన సూచనలు పట్టించుకోకపోవడంపై విద్యాశాఖ ఆగ్రహం
- ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని మంత్రి మిథిలేష్ తివారీ సూచన

03



20 కోట్ల ఓట్లు తొలగించేందుకు మోదీ కుట్ర!

పేదలు, దళితులు, ఆదివాసీలు, మహిళల ఓటు హక్కుపై దాడి

- మోదీని గద్దె దించే వరకు విశ్రమించం
- 13.50 కోట్ల ఓట్ల తొలగింపునకు ఇప్పటికే ప్రయత్నాలు
- మొత్తం ఓట్లలో 15 నుంచి 20 శాతం తొలగించాలన్నది లక్ష్యం
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని కుట్ర చేస్తున్నారని ఆరోపణ
- తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను ఢిల్లీకి రాకుండా అడ్డంకులు
- రైళ్లు రద్దు చేసినా వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు
- రాముడికి వానర సేన తోడైనట్లే.. మోదీపై పోరాడుతాం: సీఎం

దేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, మహిళల ఓటు హక్కును దెబ్బతీసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కుట్ర చేస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరిగాయని, మొత్తం 20 కోట్ల ఓట్లను తొలగించడమే లక్ష్యమని విమర్శించారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. అడ్డంకులు సృష్టించినా ఢిల్లీకి వేలాదిగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణుల సాక్షిగా.. మోదీని గద్దె దించే వరకు పోరాటం ఆపబోమని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

03

మణిపూర్‌లో మళ్లీ హింస

నాగా-కుకీల మధ్య ఘర్షణ

24 గంటల్లో ఐదుగురి మృతి



ఇంఫాల్, నవంబర్ 1 మహాప్రభ

మణిపూర్‌లో మళ్లీ హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. గత 24 గంటల వ్యవధిలో జరిగిన వివిధ ఘటనల్లో ఐదుగురు మరణించారు. ననీ జిల్లాలోని కెక్రూ నాగ గ్రామంలో శనివారం సాయుధ నాగా, కుకీ గ్రూపులకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు కుకీ-జో వ్యక్తులు మరణించారు. అలాగే టాఫో కుకీ గ్రామం నుంచి అదృశ్యమైన ఇద్దరు కుకీ పౌరులు శవమై కన్పించినట్లు మణిపూర్ పోలీసులు చెప్పారు.ఆ ప్రాంతంలో కొన్ని రోజుల పాటు అడపాదడపా దాడులు జరుగుతుండగా, ఇళ్లను తగలబెట్టారనే ఆరోపణలు వచ్చాయి. రోంగ్‌మే-నాగా ప్రజలు అధికంగా నివసించే ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. దీనితో నాగా-కుకీ జాతుల మధ్య ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న హింసలో మరణించిన వారి సంఖ్య 68కి చేరింది.

ఇరాన్‌పై పేజర్ ఆపరేషన్ తరహా దాడి!



వాషింగ్టన్, నవంబర్ 1 మహాప్రభ

ఇరాన్‌లోని ఉన్నత సైనిక, భద్రతా నాయకత్వం లక్ష్యంగా 2024లో హెజ్బొల్లాపై జరిపిన పేజర్ దాడి తరహాలో ఒక రహస్య ఆపరేషన్‌ను నిర్వహించాలని ఇజ్రాయెల్ యోచిస్తున్నది. ప్రధానంగా ఇరాన్ ఉన్నత సైనిక కమాండర్లను ఈ ఆపరేషన్ ద్వారా తొలగించి, ప్రస్తుతం అనిశ్చితిలో ఉన్న దేశ యుద్ధకాలపు సైనిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయాలని భావిస్తున్నది. యూఎస్ మధ్యంతర ఎన్నికల తర్వాత టెహ్రాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు పునరుద్ధరిస్తారని ప్రచారం జరుగుతున్న క్రమంలో ఇజ్రాయెల్ ఈ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.

బిటన్ నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లు ఉగ్రవాద సంస్థలు!



టెహ్రాన్ నవంబర్ 1 మహాప్రభ

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింతగా పెరుగుతున్న వేళ బ్రిటన్‌కు చెందిన నేవీ, రాయల్ ఎయిర్‌ఫోర్స్‌లను ఉగ్రవాద సంస్థలుగా ఇరాన్ ప్రకటించింది. అంతేకాకుండా బ్రిటన్ విదేశీ నిఘా సంస్థ ఎంఐ6ను శత్రు సంస్థగా తీర్మానించింది. అమెరికా, ఇజ్రాయెల్ చేపట్టిన సైనిక చర్యలకు బ్రిటన్ సహకరిస్తున్నదని ఆరోపిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. ఆదివారం ఇరాన్ విదేశాంగ శాఖ ఈ మేరకు ప్రకటన విడుదల చేసినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ వెల్లడించింది.తమపై జరుగుతున్న కార్యకలాపాలకు బ్రిటన్ సైనిక స్థావరాలు, ఇతర సౌకర్యాలను అందిస్తున్నదని టెహ్రాన్ ఆరోపించింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌సీజీ)ను బ్రిటన్ గత జూలైలో స్టేట్ థ్రెట్స్ యాక్ట్ 2026 పరిధిలోకి తీసుకురావడాన్ని కూడా ఇరాన్ ప్రస్తావించింది. లండన్ చర్యలు తమ దేశానికి వ్యతిరేకంగా సాగుతున్న శత్రుత్వ చర్యలని పేర్కొంది. తాజా నిర్ణయంతో ఇరాన్, బ్రిటన్ మధ్య దౌత్య పరమైన ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉంది.

అక్టోబర్‌లో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు



న్యూఢిల్లీ నవంబర్ 1 మహాప్రభ

అక్టోబర్ నెలలో 1901 తర్వాత అత్యధిక స్థాయిలో పగటి ఉష్ణోగ్రతలు నమోదైనట్టు భారత వాతావరణశాఖ వెల్లడించింది. అక్టోబర్‌లో దేశ వ్యాప్తంగా సగటు పగటి ఉష్ణోగ్రత 32.4 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సాధారణం కంటే 1.06 డిగ్రీలు ఎక్కువ. పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు రెండూ సాధారణం కంటే ఎక్కువ. ఇక నెల సగటు ఉష్ణోగ్రత 26.6 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఇది సాధారణం కంటే 0.94 డిగ్రీలు ఎక్కువ. 1951, 2024 తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైన మూడో అక్టోబర్‌గా నిలిచింది. ముఖ్యంగా దక్షిణ భారత్‌లో 1901 తర్వాత ఇదే అత్యధికం.

జర్మనీలో జెన్‌జీ గర్జన

-హింసాత్మకంగా మారిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు

-ఫ్రాంక్‌ఫర్ట్‌లో దుకాణాల లూటీ

-పోలీసులపై పెట్రోల్ బాంబులు

-జీవన వ్యయం పెరుగుదల, విద్యా రంగానికి నిధుల కోత, తప్పనిసరి సైనిక సేవపై ఆగ్రహం



ఫ్రాంక్‌ఫర్ట్:నవంబర్ 1 మహాప్రభ

జీవన వ్యయం పెరుగుదల, విద్యారంగానికి నిధుల కోత, ప్రభుత్వ ప్రజాసేవలపై ఖర్చు తగ్గింపు, తప్పనిసరి సైనిక సేవ విధానాన్ని వ్యతిరేకిస్తూ జర్మనీలో యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. శనివారం దేశవ్యాప్తంగా 34 నగరాల్లో జరిగిన ఆందోళనల్లో వేలాది మంది పాల్గొన్నారు. ఫ్రాంక్‌ఫర్ట్‌లో ముసుగులు ధరించిన కొందరు దుకాణాలను లూటీ చేయడంతోపాటు, పోలీసులతో ఘర్షణకు దిగారు. అత్యవసర సేవల సిబ్బందిపై పెట్రోల్ బాంబులు విసిరారు. బెర్లిన్, కొలోన్, హాంబర్గ్‌లోనూ ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.జర్మనీ ఆర్థిక కేంద్రంగా పేరొందిన ఫ్రాంక్‌ఫర్ట్‌లో నిరసనలు రాత్రివేళ హింసాత్మకంగా మారాయి. కనీసం రెండు దుకాణాలను లూటీ చేయగా, మరికొన్ని దుకాణాల అద్దాలను ధ్వంసం చేశారు. దాడులకు గురైన వాటిలో తుపాకుల విక్రయశాల కూడా ఉంది. షాపింగ్ ప్రాంతాల్లో పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రత్యేక పోలీసు బలగాలను మోహరించారు. నిరసనకారులు రాళ్లు, బాణసంచా, పెట్రోల్ బాంబులతో దాడులకు దిగడంతో పోలీసులు జల ఫిరంగులు, పెప్పర్ స్ప్రే ప్రయోగించారు. ఘర్షణల్లో పలువురు పోలీసులు గాయపడ్డారు. హాంబర్గ్‌లో నిరసనకారులు కొన్ని బారికేడ్లకు నిప్పంటించారు. కొలోన్‌లోనూ అత్యవసర సేవల సిబ్బందిపై దాడులు జరిగినట్టు అధికారులు తెలిపారు. బెర్లిన్‌లో మరో నిరసన సందర్భంగా పోలీసులపై గుడ్లు, సీసాలు విసిరినట్టు పోలీసులు వెల్లడించారు. అయితే, పగటిపూట జరిగిన ప్రదర్శనల్లో ఎక్కువభాగం ప్రశాంతంగానే సాగాయి. విద్య, వైద్య రంగాలకు నిధులు పెంచాలని డిమాండ్ జెన్‌జీ రెగెల్ట్ అనే ప్రచార బృందం ఈ నిరసనలకు పిలుపునిచ్చింది. విద్య, వైద్య రంగాలకు మరిన్ని నిధులను కేటాయించాలని, ప్రజాసేవలను మెరుగుపరచాలని, పెరుగుతున్న జీవన వ్యయాన్ని తగ్గించాలని యువత డిమాండ్ చేసింది. తప్పనిసరి సైనిక సేవ విధానాన్ని కూడా వ్యతిరేకించింది. బెర్లిన్‌లో జరిగిన సభలో ఉద్యమ ప్రతినిధి లీనా ఫ్రెడ్రిక్ మాట్లాడుతూ.. యుద్ధం, బలవంతపు విధానాలకు బదులుగా శాంతి, స్వేచ్ఛ కోసం తాము పోరాడుతున్నామని చెప్పారు. ఆరోగ్య, విద్యా వ్యవస్థలకు మెరుగైన మద్దతు ఇవ్వాలని, ఆర్థిక భారాన్ని సమానంగా పంచాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని 18 ఏండ్ల యువకుడు స్టీవ్ విమర్శించాడు. ఖర్చులను తగ్గించే పేరుతో ప్రజా సేవలకు నిధుల కోత విధిస్తూ, యువతపై మరింత భారం మోపుతున్నదని ఆరోపించాడు. తమ సమస్యలకు పరిష్కారం చూపే వరకు నిరసనలను కొనసాగిస్తామని తెలిపాడు. బెర్లిన్ టెక్నికల్ యూనివర్సిటీ విద్యార్థి బేకర్ కూడా విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల పరిస్థితిపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. యూనివర్సిటీలోని కొన్ని గదులు నిర్లక్ష్యానికి గురైన భవనాల్లా కనిపిస్తున్నాయని, అలాంటి పరిస్థితుల్లో చదువుకోవాల్సి వస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశాడు.

ఐరోపా వ్యాప్తంగా యువజన ఉద్యమాలు

జర్మనీలో జరిగిన ఆందోళనలు ఐరోపాలో కొనసాగుతున్న యువజన నిరసనల పరంపరలో భాగంగా మారాయి. ఫ్రాన్స్, ఇటలీ, సెర్బియా సహా పలు దేశాల్లో యువత ప్రభుత్వ విధానాలు, జీవన వ్యయం, విద్య, ప్రజా సేవల నాణ్యత వంటి అంశాలపై ఆందోళన చేపడుతున్నది. ప్రజాసేవలకు తగిన నిధులు కేటాయించడం, యువతపై ఆర్థిక భారం తగ్గించడం, సైనిక విధానాలపై స్పష్టత ఇవ్వడం వంటి డిమాండ్లతో జర్మనీలో ప్రారంభమైన నిరసనలు హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం అప్రమత్తమయ్యాయి.

ఆప్ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు గుడ్‌బై



ఛండీగఢ్‌నవంబర్ 1 మహాప్రభ

: పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఆమ్ ఆద్మీ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే చేతన్ సింగ్ జౌరామజ్రా పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. అలాగే మరో ఎమ్మెల్యే హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా రాజీనామా లేఖను కేజ్రీవాల్‌కు పంపించారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ తొలి అభ్యర్థుల జాబితాను ప్రకటించిన మరునాడే వీరిద్దరూ రాజీనామా చేశారు. హర్మీత్ సింగ్ కు పార్టీ నాయకత్వంతో ఉన్న విభేదాలతో టికెట్ వస్తుందో రాదో అన్న అనుమానాలున్నాయి. చేతన్‌సింగ్ నియోజకవర్గం సమానాలో పార్టీ బాధ్యతలు మాజీ మంత్రి సుర్జీత్ సింగ్‌కు కేటాయించారు. దీంతో టికెట్ రాదనే అనుమానంతో ఆయన రాజీనామా చేసినట్టు సమాచారం.

బంగ్లాదేశ్‌లో గార్మెంట్ కార్మికుల ఆందోళన హింసాత్మకం

కనీస వేతనం రూ.23 వేలు చెల్లించాలంటూ డిమాండ్ పోలీస్ ఔట్‌పోస్టుకు నిప్పు



ఢాకా నవంబర్ 1 మహాప్రభ

బంగ్లాదేశ్‌లో గార్మెంట్ పరిశ్రమ కార్మికులు కనీస వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ ఆదివారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఢాకా, గాజీపూర్ నగరాల్లో రహదారులను దిగ్బంధించారు. నిరసనకారులు ఓ పోలీస్ ఔట్‌పోస్టుకు నిప్పు పెట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ప్రస్తుతం ఇస్తున్న కనీస వేతనాన్ని నెలకు 30వేల బంగ్లాదేశ్ టాకాలకు (భారత కరెన్సీలో రూ.23వేలు) పెంచాలని డిమాండ్ చేశారు.ఆందోళనకారుల నిరసనల నేపథ్యంలో ప్రభుత్వం కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. స్పష్టమైన హామీ ఇవ్వాలంటూ నిరసనకారులు మరింతగా ఆందోళనలు చేయడంతో ప్రభుత్వం బలగాలను రంగంలోకి దించింది. నిరసనకారులు మాత్రం వెనక్కు తగ్గేది లేదంటున్నారు.

వాణిజ్య సిలిండర్‌పై రూ.10 పెంపు..

-వరుసగా మూడో నెల వడ్డింపు

-దీపావళి ముంగిట కేంద్రం వాత



న్యూఢిల్లీ, నవంబర్ 1 మహాప్రభ

దీపావళి ముంగిన కేంద్రం ప్రజలపై మరో పిడుగు వేసింది. ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధర మరోసారి పెంచింది. నవంబర్ 1 నుంచి 19 కేజీల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.10 పెంచడంతో దాని ధర రూ.2,820కు చేరుకుంది. వాణిజ్య సిలిండర్ ధరను ప్రభుత్వం వరుసగా మూడో నెల కూడా పెంచింది. అలాగే విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధర కూడా లీటర్‌కు రూ.1.37 పెరిగినట్టు చమురు కంపెనీలు తెలిపాయి.వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలు జూలై, ఆగస్టులలో తగ్గగా, సెప్టెంబర్‌లో రూ.9.50, అక్టోబర్‌లో రూ.62.50, ఇప్పుడు రూ.10 పెరిగింది. ఫిబ్రవరి, జూన్‌ల మధ్య దీని ధర ఏకంగా రూ.1,373 పెరిగింది. దీంతో అప్పటివరకు రూ.1,740 ఉన్న సిలిండర్ ధర అమాంతం 3,113.50కు చేరుకుంది. తర్వాత జూలై, ఆగస్టులలో వీటి ధర కొద్దిగా తగ్గింది.

కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల బాదుడు

కాంగ్రెస్ సర్కార్ మరో పిడుగు ఈ నెల 5 నుంచి పెరుగుదల



బెంగళూరు నవంబర్ 1 మహాప్రభ

కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ప్రజలపై మరో బాదుడుకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్టీసీ బస్సు చార్జీలు ఈనెల 5 నుంచి పెరుగుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ ఆదివారం వెల్లడించారు. ఏడాదిలో ప్రభుత్వం ఐదుసార్లు డీజిల్ ధరలను పెంచడంతో నాలుగు కార్పొరేషన్లకు రూ.2 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇప్పటికే సంస్థలు రూ.9,000 కోట్ల నష్టాలలో కూరుకుపోయి ఉన్నాయని చెప్పారు.ఈ పరిస్థితుల్లో టికెట్ చార్జీలు తప్పక పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ధరలు పెంచే అధికారాన్ని ముఖ్యమంత్రి రవాణా శాఖకే అప్పగించిన క్రమంలో గత వారం మంత్రివర్గం సమావేశమై బస్ చార్జీల పెంపుపై చర్చించిందని తెలిపారు. అయితే చార్జీలు ఎంత పెంచాలన్న దానిపై నవంబర్ 4న నిర్ణయం తీసుకుంటామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అందజేసే శక్తి పథకం కారణంగా, పురుష ప్రయాణికుల శాతం 48 నుంచి 36 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

ఏపీలో ముగిసిన
స్థానిక ఎన్నికలు

మొదటి తరువాయి

మధ్య తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన మంగళవారం ఉంటుందని వెల్లడించారు. కాగా, పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాన్వాయ్‌లోకి వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడైన దస్తగిరి కారు ప్రవేశించడంతో వైసీపీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగన్ చంద్రబాబు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యాన్ని ప్రభుత్వం ఖూనీ చేస్తోందని ఆరోపించారు. పులివెందులలోని 80 పోలింగ్ కేంద్రాల్లో 70 చోట్ల వైసీపీ ఏజెంట్లను అడ్డుకున్నారని ఆరోపిస్తూ, కొందరు ఓటు వేయకుండానే వెనుదిరిగారని పేర్కొన్నారు. ఏలేశ్వరం మున్సిపాలిటీలో బ్యాలెట్ పేపర్లపై గుర్తులు కనిపించకపోవడం వివాదానికి దారితీసింది. కాకినాడ జిల్లా ఏలేశ్వరం మున్సిపాలిటీలోని ఏడో వార్డు బ్యాలెట్ పేపర్‌పై బీజేపీ గుర్తు, మూడో వార్డు బ్యాలెట్ పేపర్‌పై టీడీపీ గుర్తు కనిపించలేదని ఓటర్లు గుర్తించారు. బ్యాలెట్ పేపర్లలో తేడాలను గమనించిన ఓటర్లు పోలింగ్ సిబ్బందిని నిలదీశారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఎన్నికల అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ సామగ్రిని ఆయా వార్డులకు కేటాయించే సమయంలో పొరపాటు జరిగిందని అధికారులు ప్రాథమికంగా వివరించినట్లు సమాచారం. మూడో వార్డుకు వెళ్లాల్సిన బ్యాలెట్ పేపర్లు ఏడో వార్డుకు చేరడం, ఇతర వార్డుల బ్యాలెట్ పేపర్ల విషయంలోనూ తేడాలు రావడంపై అధికారులు పరిశీలన చేపట్టారు. ఈ ఘటనతో స్థానికంగా కొంతసేపు గందరగోళం నెలకొంది. ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న ఈ పరిణామాలపై సంబంధిత అధికారులు తీసుకునే చర్యలపై ఉత్కంఠ నెలకొంది.

‘10 నిమిషాల్లో మీ అణుశక్తిని అంతం చేస్తాం’

-ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
-అణు సామర్థ్యాన్ని ఇప్పటికే నిర్వీర్యం చేశామని వ్యాఖ్య
-మరో ఒకటి, రెండు స్థావరాలపై చర్యలు మిగిలాయన్న అమెరికా అధ్యక్షుడు
-ఆ పని పూర్తి చేయడానికి పది నిమిషాలు చాలని ప్రకటన
-ఈ వారంలో ఇరాన్‌పై దాడి చేసే అవకాశం ఉందని వెల్లడి
-ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నాయని స్పష్టీకరణ
-ఇరాన్ విశ్వసనీయమైన దేశం కాదంటూ విమర్శ
-ఖమేనీ హెచ్చరికల నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర ఉత్కంఠ

ఫ్లోరిడా



ఇరాన్ అణు సామర్థ్యాన్ని పది నిమిషాల్లోనే పూర్తిగా అంతం చేయగలమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం ఫ్లోరిడాలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. ఇరాన్ అణు సామర్థ్యాన్ని ఇప్పటికే నిర్వీర్యం చేశామని పేర్కొన్నారు. అయితే మరో ఒకటి లేదా రెండు అణు స్థావరాల విషయంలో చర్యలు తీసుకోవాల్సి ఉందని, ఆ పని పూర్తి చేయడానికి తమకు పది నిమిషాలు సరిపోతాయని వ్యాఖ్యానించారు.ఈ వారంలో ఇరాన్‌పై అమెరికా దాడి చేసే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలిచ్చారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ, ఆ దేశాన్ని పూర్తిగా నమ్మలేమని అన్నారు. చర్చల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలోనే ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తమకు ప్రమాదం ఏర్పడితే అమెరికా, ఇజ్రాయెల్‌పై వెంటనే దాడి చేస్తామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అమెరికా అధ్యక్షుడి తాజా హెచ్చరికలు పరిస్థితులను మరింత ఉత్కంఠభరితంగా మార్చాయి.

దేశంలో 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటకు!

2011--2023 మధ్య పేదరికం నుంచి బయటపడిన కోట్లాది మంది
ప్రపంచ బ్యాంకు నివేదికను ఉటంకించిన ప్రధాని మోదీ
దేశంలో తీవ్ర పేదరికం దాదాపు 90 శాతం తగ్గిందని వెల్లడి
గతంలో నలుగురిలో ఒకరికి పైగా.. ఇప్పుడు 38 మందిలో ఒక్కరే



న్యూఢిల్లీ:
దేశంలో తీవ్ర పేదరికం గణనీయంగా తగ్గిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. ప్రపంచ బ్యాంకు నివేదికను ఉటంకిస్తూ.. 2011 నుంచి 2023 మధ్యకాలంలో దేశంలో 49.6 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. ఈ పరిణామం దేశంలో ఆర్థిక, సామాజిక అవకాశాలు పెరుగుతున్నాయనడానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఓ వ్యాసానికి బాలీవుడ్ చిత్రం ‘ధురంధర్’లోని ‘ధురంధర్’ పాటను నేపథ్య సంగీతంగా జోడిస్తూ పేదరికం తగ్గుదలపై వివరాలను పంచుకున్నారు. దేశంలో తీవ్ర పేదరికం రేటు దాదాపు 90 శాతం తగ్గిందని మోదీ తెలిపారు. గతంలో ప్రతి నలుగురిలో ఒకరి కంటే ఎక్కువ మంది తీవ్ర పేదరికంలో ఉండేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య ప్రతి 38 మందిలో ఒకరికి చేరిందని వివరించారు. పేదరికం తగ్గడంతో పాటు ప్రజలకు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఉపాధి రంగంలోనూ దేశం గణనీయమైన పురోగతి సాధించిందని ప్రధాని వెల్లడించారు. కేవలం ఆరేళ్ల వ్యవధిలో 13.4 కోట్ల ఉద్యోగాలు పెరిగాయని తెలిపారు. ఇదే కాలంలో కార్మిక వయసు జనాభాలో నమోదైన పెరుగుదలకు దాదాపు రెట్టింపు స్థాయిలో ఉద్యోగాలు పెరిగాయని వివరించారు. ఉపాధి అవకాశాల విస్తరణ దేశ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులను సూచిస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక అసమానతలను కొలిచే గిని సూచికలోనూ భారత్ మెరుగైన స్థాయికి చేరుకుందని మోదీ తెలిపారు. ఈ సూచిక 20 శాతానికి పైగా తగ్గి 23.0కు చేరిందని వెల్లడించారు. పేదరిక నిర్మూలన తమ ప్రభుత్వానికి కేవలం రాజకీయ నినాదం కాదని, అది దృఢమైన విధానపరమైన నిబద్ధత అని స్పష్టం చేశారు. పేదరికాన్ని తగ్గించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉపాధి అవకాశాలను విస్తరించడం ప్రభుత్వ ప్రాధాన్యాలని ఆయన పేర్కొన్నారు.

50% మందికి వర్క్ ఫ్రమ్ హోమ్!

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో శీతాకాలంలో పెరిగే వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కొత్త నిబంధనలు అమల్లోకి తీసుకొచ్చింది. నవంబర్ 1 నుంచి 2027 జనవరి 31 వరకు ఈ ఆంక్షలు కొనసాగనున్నాయి. వాహనాల నుంచి వెలువడే కాలుష్యంతోపాటు నిర్మాణ పనుల వల్ల గాలిలో దుమ్ము పెరగకుండా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు తమ ఉద్యోగుల్లో 50 శాతం మందికి ఇంటి నుంచే పనిచేసే అవకాశం కల్పించాలని నిబంధన విధించింది. కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రం (పీయూసీ) ఉన్న వాహనాలకు మాత్రమే పెట్రోల్ విక్రయించనున్నారు. ఢిల్లీ వెలుపల రిజిస్టర్ అయిన బీఎస్-4 ఉద్గార ప్రమాణాలు అందుకోని వాహనాలను రాజధానిలోకి అనుమతించరు. వాహన కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, దుమ్ము అధికంగా వెలువడే కూల్చివేతలు, సివిల్ నిర్మాణ పనులపై నిషేధం విధించారు. శీతాకాలంలో గాలి నాణ్యత మరింత దిగజారకుండా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

చివరి టీ20లో భారత్‌కు ఓటమి!

-ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ అర్ధశతకాలు వృథా
-191 పరుగులు చేసిన టీమిండియా
-సీఫర్ట్ విధ్వంసం.. 93 పరుగులతో చెలరేగిన కివీస్ ఓపెనర్
-ఫిలిప్స్ అజేయ అర్ధశతకం.. 65 పరుగులతో కీలక ఇన్నింగ్స్
-12 బంతులు మిగిలుండగానే న్యూజిలాండ్ ఘన విజయం
-ఏడు వికెట్ల తేడాతో భారత్‌పై కివీస్ గెలుపు
-సిరీస్‌లో 332 పరుగులతో ఫిలిప్స్ అరుదైన ఘనత
-ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2తో ముగించిన న్యూజిలాండ్



న్యూజిలాండ్‌తో సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకున్న టీమిండియాకు ఆఖరి టీ20లో ఓటమి తప్పలేదు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ అర్ధ శతకాలతో 191 పరుగులు చేసినా.. టిమ్ సీఫర్ట్ (93), గ్లెన్ ఫిలిప్స్ (65 నాటౌట్) ధాటికి న్యూజిలాండ్ లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. మరో 12 బంతులు మిగిలుండగానే ఏడు వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌ను 3-2తో ముగించింది.ఇషాన్, శ్రేయస్ అర్ధ శతకాలతో రాణింపు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. అభిషేక్ శర్మ 1, సంజూ శాంసన్ 4 పరుగులకే ఔటయ్యారు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇద్దరూ దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. ఇషాన్ కిషన్ 32 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. శ్రేయస్ అయ్యర్ 23 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 50 పరుగులు సాధించాడు. వీరిద్దరూ రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యాన్ని అందించారు. ముఖ్యంగా మైఖేల్ బ్రేస్‌వెల్ వేసిన పదో ఓవర్లో ఏకంగా 27 పరుగులు రాబట్టారు. దీంతో పది ఓవర్లకు భారత్ 111/2తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. అయితే అర్ధ శతకాల తర్వాత ఇద్దరూ స్వల్ప వ్యవధిలోనే ఔటయ్యారు. ఇషాన్ కిషన్‌ను బ్లెయిర్ టిక్నర్, శ్రేయస్ అయ్యర్‌ను నాథన్ స్మిత్ పెవిలియన్‌కు పంపించారు. తిలక్ వర్మ 6 పరుగులకే వెనుదిరిగాడు. వరుస వికెట్లు కోల్పోయిన భారత్‌ను నామన్ ధీర్, నితీశ్ కుమార్ రెడ్డి ఆదుకున్నారు. నామన్ ధీర్ 23 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 33 పరుగులు చేశాడు. నితీశ్ కుమార్ రెడ్డి 17 బంతుల్లో 2 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 22 పరుగులు సాధించాడు. చివర్లో భువనేశ్వర్ కుమార్ 6, అర్ష్‌దీప్ సింగ్ 1 పరుగు చేశారు. ఫ్రిన్స్ యాదవ్ ఖాతా తెరవలేదు. దీంతో నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి భారత్ 191 పరుగులకు చేరుకుంది. న్యూజిలాండ్ బౌలర్లలో ఆడమ్ మిల్నే 19 పరుగులిచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. బ్లెయిర్ టిక్నర్ 38 పరుగులిచ్చి రెండు వికెట్లు, నాథన్ స్మిత్ 28 పరుగులిచ్చి రెండు వికెట్లు తీశారు.

సీఫర్ట్ విధ్వంసం.. ఫిలిప్స్ అండ

192 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఫిన్ అలెన్ 2 పరుగులకే అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. ఆ తర్వాత టిమ్ సీఫర్ట్, డారిల్ మిచెల్ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ముఖ్యంగా సీఫర్ట్ దూకుడుగా ఆడుతూ పరుగుల వరద పారించాడు. 13 పరుగుల వద్ద నామన్ ధీర్ చేతికి చిక్కాల్సిన సీఫర్ట్ క్యాచ్‌ను జారవిడిచాడు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అతడు భారత బౌలర్లను ఉతికారేశాడు. కేవలం 50 బంతుల్లో 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 93 పరుగులు చేశాడు. సెంచరీకి చేరువైన సమయంలో నితీశ్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో బౌల్డ్ అయ్యాడు. మరోవైపు డారిల్ మిచెల్ కూడా వేగంగా ఆడాడు. 16 బంతుల్లో 29 పరుగులు చేసి వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో అభిషేక్ శర్మకు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అప్పటికి న్యూజిలాండ్ స్కోరు 84/2గా ఉంది. మిచెల్ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్.. సీఫర్ట్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. వీరిద్దరూ భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఫిలిప్స్ 38 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 65 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. 15.3వ ఓవర్లో సీఫర్ట్ ఔటైనప్పటికీ.. ఫిలిప్స్ జోరు తగ్గలేదు. చివరి ఓవర్లలో అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్లు బాదాడు. అనంతరం భువనేశ్వర్ కుమార్ వేసిన 18వ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. మరోవైపు బీవన్ జాకబ్స్ ఒక పరుగుతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 17.6 ఓవర్లలో 195/3 స్కోరు చేసి ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది.

• లిప్స్ ఖాతాలో సిరీస్ రికార్డు

ఈ మ్యాచ్‌లో అర్ధ శతకంతో రాణించిన గ్లెన్ ఫిలిప్స్ మరో ఘనత సాధించాడు. ద్వైపాక్షిక టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. ఈ సిరీస్‌లో మొత్తం 332 పరుగులు సాధించాడు. అంతేకాకుండా నాలుగు అర్ధ శతకాలు నమోదు చేశాడు.

సీఈసీ జ్ఞానేశ్‌కు జైలు తప్పదు!

మొదటి తరువాయి

భారీ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), ఓటర్ల జాబితాలను తారుమారు చేసి ఓట్లు చోరీ చేశారని ఆరోపించారు. ఓటు చోరీ అనేది సాధారణ దొంగతనం కాదని, దేశంలోని ప్రతి పౌరుడి గొంతుకను దొంగిలించడమేనని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీన్ని దేశద్రోహంగా అభివర్ణించారు. జ్ఞానేశ్ కుమార్ లేకపోతే నరేంద్ర మోదీ ప్రధానమంత్రి, అమిత్ షా హోంమంత్రి అయ్యేవారు కాదని ఆరోపించారు. 2024 ఎన్నికల అనంతరం 15 శాతం మంది ఓటర్ల పేర్లు తొలగించారని, ఇండియా కూటమి, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ మధ్య ఓట్ల తేడా మూడు శాతమేనని పేర్కొంటూ ఎన్నికల ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం సమాచారమే ఈ అంశాలను వెల్లడిస్తోందని అన్నారు. దేశంలోని విద్యాసంస్థల నుంచి దర్యాప్తు సంస్థల వరకు అన్ని వ్యవస్థలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ తమ నియంత్రణలోకి తీసుకుంటున్నాయని రాహుల్ ఆరోపించారు. దీనివల్ల రైతులు, కార్మికులు, యువత తమ హక్కులను కోల్పోతున్నారని విమర్శించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించే భారతదేశం తమకు కావాలని అన్నారు. ఎవరినీ వివక్షతో చూడని, అందరికీ స్వేచ్ఛగా జీవించే అవకాశం కల్పించే సమాజాన్ని నిర్మించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అంతం చేయడానికి, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడానికి కాంగ్రెస్ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని రాహుల్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియతో పాటు దేశంలోని వ్యవస్థలపై ఆధిపత్యం సాధించేందుకు బీజేపీ డబ్బును ఉపయోగిస్తోందని ఆరోపించారు. ఎంత డబ్బు ఉన్నా రాజ్యాంగం కంటే ఎవరూ గొప్పవారు కారని అన్నారు. ప్రధానమంత్రి మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌పై తనకు వ్యక్తిగత ద్వేషం లేదని, ప్రతి భారతీయుడి గొంతుకే తనకు ముఖ్యమని చెప్పారు. తాను హింసకు పాల్పడబోనని, ఎవరినీ గాయపరచబోనని, ద్వేషాన్ని వ్యాప్తి చేయబోనని పేర్కొన్నారు. ఓటు చోరీకి సంబంధించి మోదీ, అమిత్ షా తప్పించుకోలేరని రాహుల్ గాంధీ హెచ్చరించారు. జ్ఞానేశ్ కుమార్ వ్యవహారం తర్వాత వారిపైనా చట్టపరమైన చర్యల కోసం పోరాడతామని ప్రకటించారు. దేశ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని, ఓటు చోరీతో పాటు దేశ సంపదను అదానీకి అప్పగిస్తున్నారన్న ఆరోపణలపైనా న్యాయం కోసం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ ర్యాలీకి కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌తో పాటు ఇండియా కూటమికి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల జాబితాలో అక్రమాల ఆరోపణలు, ఎన్నికల సంఘం పనితీరు వంటి అంశాలపై విపక్ష నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు.

20 కోట్ల ఓట్లు తొలగించేందుకు మోదీ కుట్ర!



న్యూఢిల్లీ: దేశంలో పేదలు, దళితులు, ఆదివాసీలు, మహిళల ఓటు హక్కును తొలగించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కుట్ర చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ.. 2024 ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగాన్ని మార్చాలని, రిజర్వేషన్లను రద్దు చేయాలని భావించిందని విమర్శించారు. ఇప్పుడు ఓటు హక్కును దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో నిర్వహించిన ‘ఓట్ బచావో.. దేశ్ బచావో’ బహిరంగ సభ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించారని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ హక్కును తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను అడ్డుపెట్టుకుని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇప్పటికే 13.50 కోట్ల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగాయని, మొత్తంగా 20 కోట్ల ఓట్లను తొలగించేందుకు కుట్ర సాగుతోందని విమర్శించారు. దేశంలోని మొత్తం ఓట్లలో 15 నుంచి 20 శాతం వరకు తొలగించాలన్నది ఈ ప్రయత్నాల వెనుక ఉన్న లక్ష్యమని ఆరోపించారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ ద్వారా బీజేపీ ఇప్పటికే బిహార్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లో అధికారంలోకి వచ్చిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలోనూ మరోసారి అదే తరహాలో అధికారాన్ని దక్కించుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ ప్రయత్నాలను అడ్డుకునేందుకే కాంగ్రెస్, ఇండియా కూటమి ఆధ్వర్యంలో రామ్‌లీలా మైదాన్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభకు తెలంగాణ నుంచి 15 వేల మంది కార్యకర్తలను తరలించేందుకు పీసీసీ ఆధ్వర్యంలో రైళ్లను ఏర్పాటు చేశామని, చివరి నిమిషంలో వాటిని రద్దు చేసి కార్యకర్తలు ఢిల్లీకి రాకుండా అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. అయినప్పటికీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ఢిల్లీకి చేరుకున్నారని చెప్పారు. తెలంగాణ బలం, ప్రజల గళం ముందు మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ తలవంచక తప్పదని వ్యాఖ్యానించారు. రావణాసురుడిని ఓడించేందుకు శ్రీరాముడికి వానర సేన తోడ్పడినట్లే.. నేడు నరేంద్ర మోదీని ఓడించేందుకు కాంగ్రెస్ సైన్యం పోరాడుతుందని సీఎం అన్నారు. ఈ పోరాటంలో విజయం సాధించే వరకు విశ్రమించబోమని స్పష్టం చేశారు. మోదీని అధికారం నుంచి దించే వరకు పోరాటం కొనసాగిస్తామని, ఆయన గుజరాత్‌కు వెళ్లక తప్పదని హెచ్చరించారు. రామ్‌లీలా మైదాన్‌లో ఇండియా కూటమి నాయకులు ఇచ్చే సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో కార్యకర్తలతో సమావేశం అనంతరం రేవంత్‌రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లారు. అక్కడి నుంచి ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి నేతలు ఫరూఖ్ అబ్దుల్లా, అఖిలేశ్ యాదవ్, మమతా బెనర్జీ, తేజస్వీ యాదవ్, మెహబూబా ముఫ్తీ, సంజయ్ రౌత్‌లతో కలిసి ఓపెన్‌టాప్ జీపులో రామ్‌లీలా మైదాన్‌కు తరలివెళ్లారు.

బిహార్ టీచర్లకు జీన్స్, టీషర్టులపై నిషేధం!



పాట్నా:
బీహార్‌లో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది దుస్తుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై విధులకు జీన్స్, టీషర్టులు ధరించి హాజరుకావద్దని స్పష్టం చేసింది. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఫార్మల్ దుస్తులు ధరించాలని ఆదేశించింది. ఈ మేరకు అక్టోబర్ 30న ఉత్తర్వులు జారీ చేసింది. పాఠశాలల్లో క్రమశిక్షణను పాటించడంతోపాటు విద్యాసంస్థలకు తగిన వాతావరణాన్ని కొనసాగించడమే ఈ ఆదేశాల ఉద్దేశమని విద్యాశాఖ పేర్కొంది. ఉపాధ్యాయులతోపాటు పాఠశాలల్లో పనిచేసే బోధనేతర సిబ్బంది కూడా ఈ నిబంధనలను పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో పలుమార్లు సూచనలు చేసినప్పటికీ కొందరు ఉపాధ్యాయులు జీన్స్, టీషర్టులు ధరించి విధులకు హాజరవుతున్నట్లు విద్యాశాఖ గుర్తించింది. ఈ నేపథ్యంలో దుస్తుల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని నిర్ణయించింది. మరోవైపు పాఠశాల ప్రాంగణాల్లో నిర్వహించే వినోద కార్యక్రమాలపైనా ప్రభుత్వం ఆంక్షలు విధించింది. డీజేలు, డిస్కో డ్యాన్స్‌లు, ఇతర వినోద కార్యక్రమాలను అనుమతించబోమని తెలిపింది. అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్న ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే క్రమశిక్షణతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాలను అన్ని పాఠశాలల్లోనూ కచ్చితంగా అమలు చేయాలని విద్యాశాఖ మంత్రి మిథిలేష్ తివారీ అధికారులకు సూచించారు. నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహించకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. తాజా ఉత్తర్వులతో బీహార్‌లో ఉపాధ్యాయుల దుస్తులు, పాఠశాలల్లో నిర్వహించే కార్యక్రమాలపై కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

రేవంత్‌రెడ్డికి హాలిడే చెబితే లొల్లి పోదా?

మొదటి తరువాయి

బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటోందని కేటీఆర్ ఆరోపించారు. ఆదిలాబాద్‌లో బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీ ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదని విమర్శించారు. బడే బాయ్, చోటే బాయ్ ఒక్కటయ్యారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం, హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకోవడంలో నిమగ్నమయ్యాయని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసమే రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని అన్నారు. కేసీఆర్ పాలనలో పదేళ్లపాటు తెలంగాణలో శాంతి, సోదరభావం, సంతోషకరమైన వాతావరణం ఉండేదని కేటీఆర్ పేర్కొన్నారు. అన్ని మతాల ఆచారాలు, సంప్రదాయాలను గౌరవించే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. రంజాన్ సందర్భంగా ముస్లింలకు తోఫా, బతుకమ్మ సందర్భంగా మహిళలకు చీరలు, క్రిస్మస్ సందర్భంగా కానుకలు అందించేవారని చెప్పారు. ప్రస్తుతం బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుకలు కనిపించడం లేదని విమర్శించారు. కేసీఆర్ కిట్ కూడా గాయబ్ అయిందని, ప్రజలకు ప్రశాంతంగా జీవించే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కేటీఆర్ సూచించారు. ఒక తప్పుడు ఓటు వేస్తే దాని ఫలితాలను ఐదేళ్లపాటు అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్నికలు లేకపోయినా ఆదిలాబాద్ రైతు గర్జన సభకు ప్రజలు పెద్దఎత్తున తరలిరావడం ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తికి నిదర్శనమని అన్నారు. ఈ సభలతోనైనా ప్రభుత్వం దిగివచ్చి రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేస్తుందనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతుబంధు నిధులు విడుదల చేయకపోతే రైతులను సమీకరించి రాష్ట్రవ్యాప్తంగా వరుస సభలు నిర్వహిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. రైతుల సమస్యలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణవ్యాప్తంగా రైతులను సంఘటితం చేసి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

మల్లయ్య టీ స్టాల్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా పలకరింపు





దేవరకొండ నవంబర్ 1 (మహాప్రభ)
దేవరకొండ పట్టణంలోని మల్లయ్య టీ స్టాల్ వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా టీ తాగుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సరదాగా మాట్లాడి కొద్దిసేపు ఆహ్లాదకరంగా గడిపారు. పార్టీ శ్రేణులతో కలిసిమెలిసి ఆత్మీయంగా మాట్లాడిన రవీంద్ర కుమార్ ని నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన ఎల్లారెడ్డి జోనల్ వాలీబాల్ ఎంపికలు..

-12 మంది.. జిల్లా స్థాయికి సెలెక్ట్..



గాంధారి నవంబర్ 01 (మహాప్రభ)
ఎస్.జి.ఎఫ్ అండర్-14, అండర్-17 బాల బాలికల ఎల్లారెడ్డి జోనల్ స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలను ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి మండలం పేట్ సంగంలో నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు.ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, గాంధారి మండలాలకు చెందిన బాల బాలికల జట్లు ఎంపిక పోటీలో పాల్గొని అద్భుత క్రీడా ప్రదర్శన చేశాయి. అద్భుతంగా ఆడిన ప్రతి వయసు కేటగిరీలో 12 మంది క్రీడాకారులను కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు ఈ నెల 3న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఇమ్రాన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు పరిరక్షణే ప్రజాస్వామ్య పరిరక్షణ..!!

-జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి!!

-ఢిల్లీలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి డిమాండ్!!

వనపర్తి నవంబర్ 1 మహాప్రభ
ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్, ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ పేరుతో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా స్వతంత్రంగా, పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాల్సిన ఎన్నికల కమిషనర్ తన బాధ్యతను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని, జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం రాజకీయ పోరాటం కాదని, దేశ ప్రజల ఓటు హక్కును, రాజ్యాంగ విలువలను కాపాడే ఉద్యమమని వారు స్పష్టం చేశారు.





దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న ఢిల్లీ రమేష్

దేవరకొండ నవంబర్ 1 (మహా ప్రభ)
న్యూఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో ఈరోజు నిర్వహించిన 'ఓట్ల చోరీ' నినాదంతో జరిగిన భారీ బహిరంగ సభలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి అజారుద్దీన్, సంపత్ కుమార్, నాయకులతో కలిసి ఢిల్లీ రమేష్ పాల్గొన్నారు.



ఏడాది గడిచినా చెరిగిపోని జ్ఞాపకం.. కాకు కు హృదయపూర్వక నివాళి!



మా మధ్య లేకున్నా.. మా మనసుల్లో ఎప్పటికీ నిలిచే ఉంటావు!చిన్న వయసులోనే అందరినీ విడిచి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయిన కాకు ను కుటుంబ సభ్యులు, స్నేహితులు నేటికీ మరచిపోలేకపోతున్నారు. ఆయన మనల్ని విడిచి వెళ్లి ఏడాది గడిచినా, ఆయనతో ముడిపడిన జ్ఞాపకాలు మాత్రం ప్రతి ఒక్కరి హృదయంలో చెరగని ముద్రగా నిలిచిపోయాయి. అందరితో ఆప్యాయంగా ఉంటూ, స్నేహానికి ఎంతో విలువనిచ్చిన కాకు తో గడిపిన మధుర క్షణాలను స్నేహితులు గుర్తుచేసుకుంటున్నారు. సోదరుల్లాంటి అనుబంధం, ప్రేమ, ఐక్యతతో సాగిన తమ స్నేహబంధం ఎప్పటికీ మరువలేనిదని భావోద్వేగం వ్యక్తం చేస్తున్నారు.కాలం ముందుకు సాగుతున్నా.. నీ జ్ఞాపకాలు మాత్రం మా హృదయాల్లో ఎప్పటికీ నిలిచే ఉంటాయి. మా మధ్య నువ్వు లేకపోయినా, మా ప్రతి జ్ఞాపకంలో నువ్వు ఉంటావు. నీ చిరునవ్వు, నీ ఆప్యాయత, నీతో గడిపిన క్షణాలు ఎప్పటికీ మాతోనే ఉంటాయి అంటూ స్నేహితులు హృదయపూర్వక నివాళులర్పిస్తున్నారు. ఈ సందర్భంగా కాకు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నారు.నువ్వు దూరమైనా.. నీ జ్ఞాపకాలు మాకు ఎప్పటికీ దగ్గరే!

ఆసరా పింఛన్లను వెంటనే మంజూరు చేయాలి: సిపిఐ



వనపర్తి నవంబర్ 1 మహాప్రభ
ప్రభుత్వం కొత్త ఆసరా పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల మందికి పింఛన్లను ఇస్తామని వితంతువులు, ఒంటరి స్త్రీలు, వికలాంగులు, చేనేత, గీత, డయాలసిస్, ఎయిడ్స్, బోదకాలు వ్యాధిగ్రస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారన్నారు. పానగల్ మండలంలో 742, వనపర్తి మండలంలో 749 దరఖాస్తులు రాగా జిల్లా తక్కిన 13 మండలాల్లో వందల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని విచారణ పూర్తి చేసి జిల్లా కలెక్టర్కు పంపడం జరిగింది అన్నారు. మంజూరి కోసం దరఖాస్తుదారులు ఎదురుచూస్తున్నారు అన్నారు. జిల్లాలో ఇప్పటికే 11 మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ఆ మండలంలోని పింఛన్ల దరఖాలు దారులకు వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరంగాపూర్ ,చిన్నంబాయి, మదనాపూర్, రేవల్లి మండలాలను కరువు పీడిత ప్రాంతాలుగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈసారి వృద్ధాప్య పింఛన్లను ప్రభుత్వం తిరస్కరించిందన్నారు. వృద్ధులను ఆదుకునేందుకు కరువు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఐ నేతలు కళావతమ్మ, పృథ్వి నాదం, శివ, ఉదయ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

'ఓట్ బచావో -- దేశ్ బచావో' ధర్నాలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్

-ఢిల్లీలో కాంగ్రెస్ నిరసన కార్యక్రమం..

-ఎన్నికల పారదర్శకత, సీఈసీ రాజీనామాకు డిమాండ్



ఎల్లారెడ్డి, నవంబర్ 1, (మహాప్రభ)
ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు సంరక్షణ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కోరుతూ ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఓట్ బచావో -- దేశ్ బచావో' ధర్నాలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ పాల్గొన్నారు. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు, పార్టీ వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు. బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలు బలహీనపడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

చాకరిమెట్ల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

శివ్వంపేట, నవంబర్ 1 (మహాప్రభ):
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం చిన్నగొట్టిముక్కల గ్రామ పరిధిలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో భాను సప్తమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార ఆంజనేయ స్వామి హృదయంపై సూర్యభగవానుడు దర్శనమివ్వడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అర్చకులు రాజ ప్రభు శర్మ స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఈవో సార శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు శాస్త్రుల దేవదత్త శర్మ, ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయ శర్మ, దేవి శ్రీ శర్మ, ఆలయ సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ద్యారపోగు వెంకటేష్ దంపతులు



వనపర్తి నవంబర్ 1 (మహాప్రభ)
వనపర్తి జిల్లా కేంద్రంలోని దళితవాడ 21వ వార్డుకు చెందిన టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మాజీ టౌన్ అధ్యక్షులు ద్యారపోగు శంకర్ కుమారుని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు 21వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, వనపర్తి జిల్లా ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్యారపోగు వెంకటేష్ తన సతీమణి లక్ష్మీదేవితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.

ఎమ్మెల్యే మదన్ మోహన్‌కు పాలాభిషేకం..

-పాఠశాల అభివృద్ధికి 14 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం



గాంధారి నవంబర్ 1 (మహాప్రభ)
గాంధారి మండలం జువ్వాడి గ్రామంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారిని ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కొరకు 14 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతవ్వ - మల్లయ్య, గ్రామ అధ్యక్షులు భూమేష్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, విద్యార్థి సంఘం అధ్యక్షులు మోహన్, వార్డు సభ్యులు సాయిమల్లు, భాస్కర్, శ్రీను, కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అన్నాసాగర్ పాఠశాలకు రూ.27 లక్షలు నాబార్డ్ నిధుల మంజూరు

-ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు కాంగ్రెస్ యువనేత నరేష్ పీకే కృతజ్ఞతలు



ఎల్లారెడ్డి, నవంబర్ 1, (మహాప్రభ)
కామారెడ్డి జిల్లా అన్నాసాగర్ గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నాబార్డ్ నుంచి రూ.27 లక్షల నిధులు మంజూరయ్యాయి. గ్రామ అభివృద్ధి, విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు గ్రామ ప్రజలు, విద్యార్థుల తరఫున కాంగ్రెస్ యువనాయకుడు నరేష్ పీకే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎమ్మెల్యే గ్రామ పర్యటనకు వచ్చినప్పుడు పాఠశాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లామని నరేష్ పీకే తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే వెంటనే స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం గ్రామానికి శుభపరిణామమన్నారు. మదన్‌మోహన్ నాయకత్వంలో అన్నాసాగర్ అభివృద్ధి వేగవంతమవుతోందని పేర్కొన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం లభించగా, ప్రస్తుతం పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు కావడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో గ్రామపంచాయతీ భవనం, గ్రంథాలయం, బతుకమ్మ కుంట మెట్ల నిర్మాణం వంటి అవసరాలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. గ్రామానికి మరిన్ని అభివృద్ధి నిధులు మంజూరై, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

పిల్లుట్లలో ఆడబిడ్డలకు 'మహాలక్ష్మి కానుక'.. ఒక్కొక్కరికి రూ.2,500 అందజేత!

సర్పంచ్ ఎన్నికల హామీని నెరవేర్చిన హంసనపల్లి చంద్రశేఖర్ రెడ్డి



శివ్వంపేట నవంబర్ 01(మహాప్రభ)
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో భాగంగా హంసనపల్లి చంద్రశేఖర్ రెడ్డి (తండ్రి: రాఘవరెడ్డి) గ్రామంలో జన్మించిన ప్రతి ఆడబిడ్డకు రూ.2,500 చొప్పున 'మహాలక్ష్మి కానుక' అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నలుగురు మహిళలకు నగదు కానుకను అందించారు.
మహాలక్ష్మి కానుక అందుకున్న లబ్ధిదారులు:. జింక నగరాని (భర్త: జింక శ్రీకాంత్) -- రూ.2,500
. చింత గాయత్రి (భర్త: చింత కుమార్) -- రూ.2,500
. మొనెగారి భవాని (భర్త: మొనేగారి పవన్ తేజ) -- రూ.2,500
. చింత నిరీక్షణ (భర్త: చింత భూపాల్) -- రూ.2,500
ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుర్ర మురళీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వార్డు సభ్యులు పిల్లి మధు, సాలె శంకర్, హంసనపల్లి దినేష్ రెడ్డి, బుర్ర సత్యం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర ఆంజనేయులు గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, పెద్దపుల్లి సతీష్, పిల్లి సుధాకర్, గుల్లయిగారి వేణు, పిల్లుట్ల సోషల్ మీడియా ప్రతినిధి బుర్ర వినయ్ గౌడ్, కమ్మరి వినయ్ కుమార్, కర్రే భాను గౌడ్, కమ్మరి మధు చారి, పిల్లి ప్రవీణ్, చింత శ్రీకాంత్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.
గ్రామంలో జన్మించిన ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా కల్పించేలా మహాలక్ష్మి కానుక అందించడం పట్ల లబ్ధిదారుల కుటుంబాలు హర్షం వ్యక్తం చేశాయి.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుక



పాపన్నపేట, నవంబర్ 1 (మహా ప్రభ)
మెదక్ యువ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ రావు పుట్టిన రోజు వేడుకను ఆదివారం పాపన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన చౌరస్తా సమీపన కేకు కట్ చేశారు. పాపన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నీరుడి వెంకటేశం,సర్పంచులు పావని, రాణెమ్మ, స్వప్న, విజయదుర్గా,సుశీల,అంజయ్య,శ్రీనివాస్,నాయకులు గోవింద్ నాయక్,ఖలీమ్,కిష్టయ్య,సంగమేశ్వర్,భూమన్న,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

దంతాన్‌పల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల్లో ముందడుగు..

-ముగ్గు పోసిన గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు!



శివ్వంపేట నవంబర్ 01(మహాప్రభ)
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా కన్నారం పోచమ్మ, భర్త బుచ్చయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంజెంద్రుల మమత నర్సింలు, ఉపసర్పంచ్ నిమ్మల రవి, వార్డు సభ్యులు నిమ్మల సంపత్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గొల్ల నాగేందర్, యాదగిరి గౌడ్, గొల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతుండటం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



దేవరకొండ డివిజన్.
నవంబర్ 1 (మహాప్రభ)
అచ్చంపేట మండలంలోని ఘనపురం గ్రామానికి చెంది న కానుగుల మహేశ్వరిఆంజనేయులు కుమార్తె లు (లక్ష్మీ ప్రసన్న నిహాశ్రీ)లదేవరకొండ పట్టణంలోని తాటికొల్ క్రాస్ రోడ్డులో టి ఎమ్ఆర్.ఫంక్షన్ హాల్లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డిఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందునాయక్,ఇప్పతిరుపతి రెడ్డి, వెంకులు, అంకుల్, మరియు తదితరులు పాల్గొన్నారు

రోడ్డుపై ధాన్యం పోస్తే ప్రమాదమే..

-వాహనాలు అదుపుతప్పి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లే అవకాశం..!



గాంధారి, నవంబర్ 01 (మహాప్రభ):
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు కొన్ని గ్రామాల్లో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ రైతులు ధాన్యాన్ని ఎండబెట్టే పనుల్లో మునిగిపోయారు. అయితే కొన్ని గ్రామాల్లో కొందరు రైతులు తమకు కేటాయించిన కల్లాల్లో కాకుండా రోడ్డుపైనే తమ ధాన్యాన్ని ఎండబెడుతున్నారు. దీంతో అటువైపు వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సదాశివనగర్ మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని రోడ్డుపై ధాన్యం కుప్పలు కనిపి స్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.రాత్రి వేళల్లో మరింత ప్రమాదం. పగటిపూట రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు కనిపించినా, రాత్రివేళ వాహన దారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ముఖ్యంగా ఒంటరి రోడ్డుపై ఎదురుగా మరో వాహనం వస్తు న్నప్పుడు దాని దీపం వెలుతురు ఎదురుగా వెళ్తున్న మరొక వాహనం నడిపే వ్యక్తి కళ్ళల్లోకి నేరుగా పడటం వల్ల రోడ్డుపై ఉన్న ధాన్యం కుప్పలు సరిగ్గా కనిపించడం లేదు. వాహనాలు ధాన్యం కుప్పల పైకి వెళ్లడం లేదా రోడ్డు కనిపించక రోడ్డు కిందికి వెళ్లి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ద్విచక్ర వాహనదారులకు కూడా ఇలాంటి పరిస్థితుల్లో ప్రమాదం జరిగే ముప్పు ఉంది.రాళ్లు, కట్టెలు పెడితే ప్రమాదమే. రోడ్డుపై ధాన్యం పోసిన కొందరు రైతులు వాహనదారులకు కనిపించేలా హెచ్చరికలు పెట్టకుండా రాళ్లు, కట్టెలు పెడుతున్నారు. చీకట్లో అవి కనిపించకపోతే వాహనాలు వాటిని ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ధాన్యం కుప్పలపై దూరం నుంచి కనిపించేలా హెచ్చరిక గుర్తులు ఏర్పాటు చేయాలి. వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనదారులు కూడా జాగ్రత్త పడాలి. కొన్ని గ్రామాల్లో రైతులు అత్యవసర పరిస్థితిలో వరి ధాన్యం ఎండబెడితే వాహనదారులు కూడా అప్రమత్తంగా ఉండాలి. వాహనదారులు రోడ్డుపై ధాన్యం కుప్పలు ఉన్నచోట వేగం తగ్గించి జాగ్రత్తగా ప్రయాణించాలి. ముఖ్యంగా రాత్రి సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. రైతులు, సొసైటీలు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరిస్తే ధాన్యం ఆరబెట్టే సమయంతో పాటు రోడ్డు భద్రతను కూడా కాపాడుకోవచ్చు. రైతులు వీలైనంత వరకు తమకు కేటాయించిన కల్లాల్లోనే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలి. ఇటీవల కొంతమంది రహదారిపై వడ్లు, ఇతర ధాన్యాన్ని ఆరబెడుతున్నట్టు మా దృష్టికి వచ్చిందని, ఇది చట్టరీత్యా నేరమని, ప్రమాదకరమని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు. దీనివల్ల ప్రాణనష్టం జరిగితే దానికి పూర్తి బాధ్యత ధాన్యం ఆరబెట్టిన వారిదేనన్నారు. ఇకపై ఎవరూ ప్రధాన రహదారిపై, గ్రామ రహదారులపై ధాన్యం ఆరబెట్టరాదని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసు నమోదు చేసి జరిమానా, చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని, దీనివల్ల జరిగే ఏ ప్రమాదానికైనా రోడ్డుపై ధాన్యం పోసిన యజమానిదే బాధ్యత అని ఆయన తెలిపారు.రైతులు పోలీసులకు సహకరించాలని, రైతుల భద్రతతో పాటు ప్రయాణికుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.

ఓ వైపు అకాల వర్షం భయం.. మరోవైపు దళారుల దోపిడీ!





-వరి రైతుకు కష్టాలే మిగిలాయే..
-పచ్చి వడ్లకే తక్కువ ధరకు అమ్ముకుంటున్న అన్నదాతలు
-కోతకొచ్చిన పంట.. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న వాన భయం!

పెద్దవంగర నవంబర్ 01 (మహాప్రభ)
ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే వేళ అన్నదాతకు ఆనందం కరువవుతోంది. నెలల తరబడి చెమటోడ్చి సాగు చేసిన వరి పంటను కోత కోసి ఇంటికి చేర్చుకునే సమయంలో ప్రకృతి రైతన్నకు పరీక్ష పెడుతోంది. ఒకవైపు అకాల వర్షాల భయం.. మరోవైపు పంటను ఆరబెట్టుకునేందుకు అనుకూలమైన వాతావరణం లేకపోవడం.. ఇంకోవైపు ఇదే అదనుగా భావిస్తున్న దళారులు, మధ్యవర్తుల బేరసారాలు వెరసి రైతును నిలువునా నష్టాల ఊబిలోకి నెడుతున్నాయి.
పచ్చి వడ్లకే అమ్ముకుంటున్నరు.. పైసలు మాత్రం చేతికొస్తలేవు!
ప్రస్తుతం వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే పంట కోసిన వెంటనే ధాన్యాన్ని ఆరబెట్టుకునే పరిస్థితులు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎప్పుడు వర్షం పడుతుందోనన్న భయంతో చేతికొచ్చిన పంటను ఎక్కువ రోజులు పొలాల్లోనో, కల్లాల్లోనో ఉంచలేకపోతున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ ధరకు పచ్చి వడ్లనే దళారులకు అమ్ముకుంటున్నారు. రైతుల అత్యవసర పరిస్థితిని ఆసరాగా చేసుకుంటున్న కొందరు మధ్యవర్తులు, బ్రోకర్లు తమకు అనుకూలమైన ధరలు నిర్ణయిస్తూ లాభాలు గడిస్తుండగా.. పంట పండించిన రైతుకు మాత్రం ఆశించిన ఆదాయం దక్కడం లేదు.
నాలుగు రోజులు ఆగుదామంటే వాన భయం.. ఇప్పుడే అమ్ముదామంటే ధర గిట్టట్లే!
ధాన్యాన్ని సరైన రీతిలో ఆరబెట్టి, నాణ్యతను కాపాడుకుంటూ మార్కెట్‌లో విక్రయిస్తే రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. ప్రస్తుతం పచ్చి ధాన్యానికి లభిస్తున్న ధరతో పోలిస్తే, ఆరబెట్టిన ధాన్యానికి మరింత మెరుగైన ధర
ఇప్పుడు వానొస్తే వడ్లు తడుస్తయ్.. రేపు వాన రాకపోతే పంటలు ఎండుతయ్!
ఇదే సమయంలో రైతులను మరో ఆందోళన వెంటాడుతోంది. ప్రస్తుతం అకాల వర్షాలు కురిసి కోతకు వచ్చిన ధాన్యం తడిసిపోతుందేమోనన్న భయం ఒకవైపు ఉంటే, రానున్న రోజుల్లో వర్షాలు లేక సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం మరోవైపు కనిపిస్తోంది. అవసరమైన సమయంలో వర్షాలు పడకపోతే సాగు చేసిన పంటలకు నీరందించడం కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
అటు కాలం కలిసిరావట్లే.. ఇటు దళారులు ధర పెడ్తలే!
రైతు పరిస్థితి ప్రస్తుతం ఒకవైపు నెయ్యి.. మరోవైపు గొయ్యి అన్న చందంగా మారింది. పంటను కోసి అమ్ముకుంటే గిట్టుబాటు ధర రాదు.. ఆరబెట్టుకునేందుకు ఆగితే వర్షం భయం.. వర్షాలు లేకపోతే రానున్న పంటలపై బెంగ. ఇలా ఏ దారి చూసినా రైతుకు కష్టాలే ఎదురవుతున్నాయి. పెట్టుబడులు పెరిగి, సాగు ఖర్చులు తడిసి మోపెడవుతున్న తరుణంలో పండించిన పంటకు సరైన ధర దక్కకపోవడం అన్నదాతను ఆర్థికంగా కుంగదీస్తోంది.
ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలే.. రైతుకు అండగా నిలవాలే!
ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధాన్యం ఆరబెట్టుకునేందుకు అవసరమైన కల్లాలు, తాత్కాలిక నిల్వ సదుపాయాలు కల్పించడంతో పాటు కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించాలి. తేమ శాతం పేరుతో రైతులు నష్టపోకుండా నిబంధనలపై అవగాహన కల్పించాలి. దళారుల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేసి, రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలి.
ఎందుకంటే.. రైతు పండించిన ధాన్యం కేవలం ఒక పంట కాదు.. అది అతని ఏడాది కష్టం, కుటుంబ పోషణ, అప్పులు తీర్చే ఆశ, రేపటి జీవితంపై పెట్టుకున్న భరోసా. ఆరుగాలం శ్రమించిన అన్నదాతకు చివరికి మిగిలేది కన్నీళ్లే అయితే వ్యవసాయ రంగం ఎలా బాగుపడుతుంది? ప్రకృతి ప్రకోపం నుంచి, దళారుల దోపిడీ నుంచి రైతును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. అన్నదాతకు అండగా నిలిచినప్పుడే వ్యవసాయానికి నిజమైన భరోసా లభిస్తుంది.

వైసీపీ నాయకులు తప్పుడు మార్గం మానుకోండి.

-ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకొండి.
-ఎన్నికల నిబంధనలు, నియమావలిని నేను ఎక్కడ ఉల్లంగించలేదు.
-నంద్యాలలో వైసీపీ దొంగ ఓట్లు వేయకుండా ఉండేందుకే నేను వార్డుల్లో పర్యటిస్తున్నా.
-నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి.



నంద్యాల -01నవంబర్ (మహాప్రభ).
వైసీపీ నాయకులు తప్పుడు మార్గం మానుకోండి, ఓటర్ల మనసు గెలుసుకొని ఓట్లు వేయించుకోండి, పోలింగ్ బూతుల వద్ద, క్యూ లైన్ల వద్ద ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని వైసీపీ నాయకులు అడగడం తప్పు, ప్రశాంతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు ఓటు హక్కు వినియోగించుకునే బాధ్యత ప్రతి ఓటరుపై ఉంది. వాటిని వైసీపీ నాయకులు చేడగొడతాం అంటే ఇక్కడ ఊరుకునేదిలేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఆదివారం నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లో మున్సిపల్ ఎన్నికల సరళిని నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా నంద్యాల 13 వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఖండే. శ్యాంసుందర్ లాల్ ను ఎన్నికలు ఎలా జరుగుతున్నాయ్ అని అడిగి ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పలు వార్డులోని క్యూ లైన్ల వద్దకే వెళ్లి వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండని ఓటర్లను ఇబ్బంది పెడుతున్నారని, ఇది వైసీపీ నాయకులకు మంచిది కాదన్నారు. దొంగ ఓట్లతో గెలువాలని చూసే వైసీపీ నాయకుల ఆటలు నంద్యాలలో సాగవని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి కేమిపని అన్ని వార్డు ల్లో కలియ తురుగుతున్నారని ప్రశ్నిస్తున్నారని, నంద్యాల ఎంపీగా తనకు నంద్యాల పట్టణ ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, వారి బాగుకోసం, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా చూసే భాద్యత ఎంపీగా తనపై ఉందన్నారు. వైసీపీ నాయకుల మాదిరిగా తాను నంద్యాలలలో ఏ పోలింగ్ బూతులోకి వెళ్ళలేదని, వైసీపీ నాయకులే పోలింగ్ బూతుల్లోకి వెళ్లి తంబులాలు తీసుకుంటున్నారని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి విమర్శలు చేశారు. భారత ఎన్నికల నియమావళిని గౌరవిస్తూ, ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ నంద్యాల ఓటర్లు ప్రజాస్వామ్య బద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా చూడడం మాత్రమే చేశానని, నేను నంద్యాల పట్టణంలో పర్యటన చేస్తే వైసీపీ నాయకులు ఎందుకు ఉలుకు అని ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

దివ్యాంగుల క్రమశిక్షణ కమిటీ సభ్యురాలిగా గోదా యశోద గౌడ్

-పార్టీ అగ్రనాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు.



,హైదరాబాద్; -01నవంబర్ (మహాప్రభ స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన ప్రముఖ దివ్యాంగ సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు గోదా యశోద గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ దివ్యాంగుల విభాగ క్రమశిక్షణ కమిటీ సభ్యురాలిగా నియమితులయ్యారు.

1998లో చౌటుప్పల్ మండలంలో ఎన్ ఎస్ యు ఐ జనరల్ సెక్రటరీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి విధేయురాలిగా సేవలందిస్తున్న ఆమెను క్రమశిక్షణ కమిటీ సభ్యురాలిగా అక్టోబర్ 30న పార్టీ నాయకత్వం నియమించింది.ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే, తన రాజకీయ ప్రస్థానంలో నిరంతరం ప్రోత్సహిస్తూ ఈ అవకాశాన్ని కల్పించిన వికలాంగుల విభాగం మాజీ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, పారదర్శకతతో నిర్వహిస్తాను. ప్రజల సేవ మరియు దివ్యాంగుల హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్య వర్గానికి సన్మానం



మెట్ పల్లి -01నవంబర్ (మహాప్రభ).

మల్లాపూర్ మండలంలోని ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎ న్నికైన టీయూడబ్ల్యూజే (ఐ జేయూ) మల్లాపూర్ మండ ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సభా వాత్ మల్లేష్, ప్రధాన కార్య దర్శి బద్దం శ్రీనివాస్ రెడ్డి,ఉ పాధ్యక్షుడు రామ్ చందర్ రె డ్డి , కోశాధికారి అశోక్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ రాజేష్, సంయుక్త కార్యదర్శి మాధు కర్,గౌరవ అధ్యక్షుడు ర్యాగ ల్ల వెంకటేశ్వర్లు,గౌరవ సల హా దారు శేఖర్,శ్యాం ను మె ట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రె టరీ మహమ్మద్ అజీమ్ ల ఆధ్వర్యంలో ఘనంగా స న్మానించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ యూనియన్, ప్రెస్ క్లబ్ ల లోపేతానికి ప్రతి ఒక్క స భ్యుడు కృషి చేయాలని, తో టి విలేకరుల కు ఆపదలో సహాయంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా ఈసీ మెంబర్ షేక్ సాజిద్, మెట్పల్లి ప్రెస్ క్లబ్ సంయుక్త కార్యదర్శి పిం జారి శివ కుమార్, మాజీ అ ధ్యక్షుడు ఆగ సురేష్, కార్య వర్గ సభ్యులు కుర్ర రాజేంద ర్ తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ డీసిసి జనరల్ సెక్రటరీ మేకల రాజేందర్ రెడ్డి



దేవరకొండ నవంబర్ 1(మహాప్రభ)

ప్రజల గొంతుకను దేశ రాజధాని ఢిల్లీలో వినిపించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలో ఢిల్లీ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత తో పాటు డీసిసి జనరల్ సెక్రటరీ మేకల రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మేకల రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..

ప్రజల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కాపాడటం, ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం లక్ష్యంగా నిర్వహించిన ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సమస్యలపై గళమెత్తడం, వారి హక్కుల సాధన కోసం పోరాటం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు

సచ్చిదానంద స్వామి రాకతో మంథని ప్రాంతం పావనమైందన్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని, -01నవంబర్ (మహాప్రభ).

గణపతి సచ్చిదానంద స్వామి పాదస్పర్శతో మంథని ప్రాంతం పావనమైందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మైసూర్ లో దత్త పీఠం స్థాపించి దత్తావతారముగా వెలుగొందుతున్న స్వామి వారి దివ్య ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలకు లభించడం ఎంతో సంతోషం కలిగిందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు దర్శనం ఇవ్వాలని కోరగానే వచ్చిన స్వామి వారికి ఈ సందర్భంగా శ్రీధర్ బాబు పాదాభివందనాలు తెలియజేశారు. నేను ఒకానొక సందర్భంలో మైసూర్ వెళ్లి స్వామి వారిని దర్శించుకోవడానికి మూడు, నాలుగు రోజులు వేచి ఉండేవాడినని దర్శనం దొరికిన తర్వాత నా ఆనందానికి అవధులు లేకుండా ఉండేదన్నారు. లక్షలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని పునీతులయ్యారన్నారు. మా అమ్మ, మా కుటుంబ సభ్యులము ప్రతి సంవత్సరం స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం తీసుకుంటూ జన్మను సార్థకం చేసుకుంటున్నామని తెలిపారు. మంత్రపురి వేద పండితులకు నిలయమని వేలాది సంవత్సరాలుగా వారు చేస్తున్న పూజలు హోమాల



వల్ల ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎండోమెంట్ శాఖ ఈ రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్న విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం మంత్రపురి ప్రాంతానికి దర్పణం పడుతుందన్నారు. రాష్ట్రంలోని బాసర, ధర్మపురి, వేములవాడ, కాలేశ్వరం, భద్రాచలం ఆలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. రాబోయే గోదావరి నది, ఆ తర్వాత వచ్చే కృష్ణా నది పుష్కరాలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ భక్తుల సౌకర్యార్థం వేలాదికోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి స్వాగతం పలకడానికి పోలీస్ కమిషనర్, అధికారులందరూ రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు దుద్దిళ్ల మారుతి, రామడుగు శ్రీరాములు, మారుపాక ప్రశాంత్ రాష్ట్ర రెవెన్యూ అండ్ ఎండోమెంట్ కమిషనర్ శైలజ రామయ్యార్, యాదాద్రి ఆలయ కమిటీ సభ్యురాలు విజయ రాజం, స్వర్గీయ శ్రీపాదరావు సతీమణి దుద్దిళ్ల జయమ్మ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుదిళ్ల శ్రీను బాబు కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు..

మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు జన్మదిన వేడుకలు.



మెదక్ జిల్లా -01నవంబర్ (మహాప్రభ).

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదినం పురస్కరించుకొని రామ్ దాస్ చౌరస్తాలో ఘనంగా కేక్ కట్ చేశారు. మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాం దాస్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి రోహిత్ రావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని భారీగా సంబరాలు నిర్వహించారు.అంతకుముందు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పుట్టిన రోజు నిర్వహించారు. పట్టణంలోని ర్యాలీ నిర్వహించి రాం దాస్ చౌరస్తా కు చేరుకున్నారు. అనంతరం మాత, శిశు ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంచారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కానుగు రాధికా భూపతి రాజ్, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు, సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

సికింద్లాపూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి భక్తుల తాకిడి

శివ్వంపేట, నవంబర్ 1 (మహాప్రభ):



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మెదక్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కొండపై ఉన్న స్వామివారిని కాలి నడకన చేరుకొని దర్శించుకున్నారు. మొక్కులు తీర్చుకుంటూ ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దిగువ ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించడంతో పాటు లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిపించారు. వ్రత మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయం పక్కనే ఉన్న గుండంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ల వద్ద తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ధనుంజయ శర్మ, ఈవో సారా శ్రీనివాస్ తెలిపారు.

అనారోగ్య సమస్యతో సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రాము కన్నుమూత

- మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ కన్నీటి వీడ్కోలు



మంథని, -01నవంబర్ (మహాప్రభ).

మంథని పట్టణ సీనియర్ జర్నలిస్ట్ పెండ్యాల రాము కుమార్ 47 అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. రాము మరణంతో మంథని ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాము విద్యార్థి దశ నుంచే అనేక సామాజిక ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారు. మంథని కేంద్రంగా వివిధ దిన పత్రికల్లో పాత్రికేయుడుగా పనిచేస్తూ దిశా, నిర్దేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేశారు. నిజాయితీ, నిజాన్ని నిర్భయంగా చెప్పడంలో ఆయన చేసిన కృషి ప్రత్యేకంగా తోటి పాత్రికేయులకు ఆదర్శంగా నిలిచింది. రాము మృతి పట్ల మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ పాత్రికేయులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..

ప్రజానేత లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం

-35వ వర్ధంతి వేళ ఘనంగా నివాళులర్పించిన గ్రామస్తు లు

-జెడ్పీహెచ్ఎస్ విద్యార్థు లకు ఉచిత నోట్బుక్స్ పం పిణీ



/మెట్ పల్లి
-01నవంబర్ (మహాప్రభ).

మూడు బొమ్మల మేడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, ఇబ్ర హీంపట్నం మండల మాజీ ఉపాధ్యక్షులు అమరజీవి గ డ్డం లక్ష్మారెడ్డి సేవలు చిరస్మ రణీయమని గ్రామ ప్రము ఖులు కొనియాడారు. లక్ష్మా రెడ్డి 35వ వర్ధంతిని పురస్క రించుకుని గ్రామంలోని ఆ యన విగ్రహానికి పూలమాల లు వేసి గ్రామస్తులు ఘనం గా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్త లు మాట్లాడుతూ సర్పంచ్ గా మేడిపల్లి గ్రామాభివృద్ధి కి ఆయన విశేష కృషి చేశా రని, నిరంతరం ప్రజాసేవలో ఉంటూ మండల స్థాయి ప్ర జాప్రతినిధిగా ఎదిగారని గు ర్తు చేసుకున్నారు. నేడు ఆ యన జీవించి ఉంటే ఉన్నత రాజకీయ శిఖరాలను అధి రోహించేవారని, నక్సలైట్ల చే తిలో ప్రాణాలు కోల్పోవడం గ్రామానికి, ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చే శారు. ఆయన ఆశయ సాధ నకు యువత పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. వర్ధంతి సందర్భంగా గడ్డం ల క్ష్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో, వి.ఎన్.ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ జీవో సౌజన్యంతో స్థానిక మే డిపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠ శాలలో విద్యార్థులకు ఉచి తంగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో అడ్వకేట్ గడ్డం శం కర్ రెడ్డి, గడ్డం దుర్గాప్రసాద్ రెడ్డి, పీసు రాజేందర్ రెడ్డి, అడ్వకేట్ గడ్డం ప్రశాంత్ రె డ్డితో పాటు పలువురు గ్రా మ ప్రముఖులు, యువకు లు, పాఠశాల ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో నెల రోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలు.

ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి.

జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్.



మెదక్ జిల్లా -01నవంబర్ (మహాప్రభ).

జిల్లా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నవంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్--1861లోని సెక్షన్ 30, 30(ఎ) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు.

ఈ కాలంలో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ టర్మ్ ప్లాన్ వ్యాపారం 60.7 శాతం వృద్ధి

హైదరాబాద్, -01నవంబర్ (మహాప్రభ).

తెలంగాణలో ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ టర్మ్ ప్లాన్ వ్యాపారం 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 60.7 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిష్ బ్యాంకర్ ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2026 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 6.56 లక్షల మందికి బీమా రక్షణ కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలో సంస్థ నిర్వహణలోని ఆస్తుల విలువ రూ.11,708 కోట్లకు చేరగా, మొత్తం బీమా హామీ విలువ(సమ్ అష్యూర్డ్) రూ.1,52,016 కోట్లుగా నమోదైంది. గత ఏడేళ్లలో తెలంగాణలోని వినియోగదారులకు రూ.4,060 కోట్ల విలువైన బీమా ప్రయోజనాలను అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 సొంత బ్రాంచీలు, భాగస్వామ్య సంస్థలకు చెందిన 3,934 బ్రాంచీలు, 3,372 మంది స్పెసిఫైడ్ పర్సన్స్, 6,172 మంది బీమా సలహాదారులతో విస్తృత సేవా నెట్వర్క్ను కలిగి ఉన్నట్లు వివరించారు. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు కృత్రిమ మేధస్సు(ఏఐ), మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, డిజిటల్ సేవలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. 2027 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 99.3 శాతం క్లెయిమ్ పరిష్కార రేటును సాధించినట్లు వెల్లడించారు. తెలంగాణ మార్కెట్లో దీర్ఘకాలిక వృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వ్యాపార విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.

బిజినెస్

వాణిజ్య గ్యాస్ ధర పెంపు!

-19 కిలోల కమర్షియల్ సిలిండర్‌పై రూ.10 పెంపు
-ఢిల్లీలో రూ.2,820కు చేరిన సిలిండర్ ధర
-హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వహణ ఖర్చులపై ప్రభావం
-వాణిజ్య సంస్థలపై పెరగనున్న ఆర్థిక భారం
-గృహావసరాల సిలిండర్ ధరలో మార్పు లేదు



న్యూఢిల్లీ: వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధర పెరిగింది. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్‌పై రూ.10 పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ.2,820కు చేరింది. ఈ ధరల పెంపు ప్రధానంగా హోటళ్లు, రెస్టారెంట్లు, ఆహార విక్రయ కేంద్రాలు, ఇతర వాణిజ్య సంస్థలపై ప్రభావం చూపనుంది. ఇప్పటికే వివిధ రూపాల్లో నిర్వహణ ఖర్చులు పెరుగుతుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారులకు తాజా పెంపు అదనపు భారంగా మారనుంది. వాణిజ్య గ్యాస్ సిలిండర్లను హోటళ్లు, రెస్టారెంట్లు, టీ స్టాళ్లు, క్యాటరింగ్ సంస్థలు, బేకరీలు, ఇతర ఆహార తయారీ కేంద్రాలు విస్తృతంగా వినియోగిస్తుంటాయి. వంట అవసరాలకు ప్రధానంగా కమర్షియల్ ఎల్‌పీజీపై ఆధారపడే ఈ సంస్థలకు గ్యాస్ ధరలు కీలకంగా ఉంటాయి. సిలిండర్ ధర పెరిగినప్పుడు రోజువారీ వంట ఖర్చులతో పాటు మొత్తం నిర్వహణ వ్యయంపైనా ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఎక్కువ మొత్తంలో గ్యాస్ వినియోగించే హోటళ్లు, రెస్టారెంట్లకు ఈ పెంపు కొంత అదనపు వ్యయాన్ని కలిగించనుంది. మరోవైపు వ్యాపార సంస్థలకు అద్దెలు, సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు, వంట సామగ్రి, ముడి సరుకుల ధరలు వంటి ఖర్చులు కూడా భారంగా మారుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వాణిజ్య గ్యాస్ ధర పెరగడం నిర్వహణ వ్యయాలను మరింత పెంచే అవకాశం ఉంది. అయితే తాజా రూ.10 పెంపు కారణంగా హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పదార్థాల ధరలను పెంచుతారా? లేదా అదనపు భారాన్ని వ్యాపారులే భరిస్తారా? అనేది ఆయా సంస్థల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ఇదిలా ఉండగా, గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల ఎల్‌పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు చేయలేదు. దీంతో వంట గ్యాస్‌ను గృహ అవసరాలకు వినియోగించే కుటుంబాలకు ప్రస్తుతానికి ఊరట లభించింది. కమర్షియల్ సిలిండర్ ధర పెరిగినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ ధర యథాతథంగా కొనసాగుతోంది. మొత్తంగా తాజా నిర్ణయం వాణిజ్య రంగంపై కొంత అదనపు వ్యయ భారాన్ని మోపగా, గృహ వినియోగదారులకు మాత్రం తక్షణ ధరల పెంపు నుంచి ఉపశమనం లభించింది.

జీఎస్టీ వసూళ్లలో భారీ వృద్ధి!

-అక్టోబర్‌లో 22.9 శాతం వృద్ధితో రూ.2.31 లక్షల కోట్ల ఆదాయం
-దేశీయ లావాదేవీలు, దిగుమతుల ద్వారా పెరిగిన రాబడి
-ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు రూ.14.78 లక్షల కోట్ల వసూళ్లు
-రాష్ట్రాల వారీగా మహారాష్ట్ర అగ్రస్థానం
-తెలుగు రాష్ట్రాల్లోనూ గణనీయమైన వృద్ధి
-ఆంధ్రప్రదేశ్‌లో 14 శాతం.. తెలంగాణలో 24 శాతం పెరుగుదల



దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు భారీగా పెరిగాయి. అక్టోబర్ నెలలో స్థూల జీఎస్టీ ఆదాయం గతంతో పోలిస్తే 22.9 శాతం వృద్ధి చెంది రూ.2.31 లక్షల కోట్లకు చేరింది. ఆదివారం విడుదలైన గణాంకాల ప్రకారం దేశీయ లావాదేవీలు, దిగుమతుల ద్వారా వచ్చిన ఆదాయం గణనీయంగా పెరిగింది. పన్ను వసూళ్లలో నమోదైన ఈ వృద్ధి దేశ ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి సారించేలా ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు మొత్తం జీఎస్టీ వసూళ్లు రూ.14.78 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర అత్యధిక వసూళ్లతో అగ్రస్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాల్లోనూ జీఎస్టీ ఆదాయం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో 14 శాతం, తెలంగాణలో 24 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు వెల్లడించాయి.

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్..

- 10 రోజుల్లో భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు!
-10 రోజుల్లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.5,840 తగ్గుదల
-22 క్యారెట్ల పసిడి ధరలోనూ భారీ పతనం
-కిలో వెండిపై రూ.25 వేల మేర తగ్గిన ధర
-అక్టోబర్ 29 నుంచి 31 మధ్యే రూ.20 వేల తగ్గుదల
-ఢిల్లీలో కిలో వెండి ధర రూ.2 లక్షలకు చేరిక
-అంతర్జాతీయ పరిణామాలు, వడ్డీ రేట్ల ప్రభావంతో మార్కెట్‌లో ఒడిదొడుకులు



న్యూఢిల్లీ:
బంగారం, వెండి కొనుగోలు చేయాలనుకునే వారికి ఊరటనిచ్చే పరిణామం. గత కొన్ని రోజులుగా బులియన్ మార్కెట్‌లో విలువైన లోహాల ధరలు భారీగా తగ్గుతున్నాయి. పెళ్లిళ్ల సీజన్, పండుగల నేపథ్యంలో ఆభరణాలు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ఈ ధరల తగ్గుదల కొంత ఉపశమనం కలిగిస్తోంది. గత పది రోజుల ధరలను పరిశీలిస్తే బంగారం, వెండి రెండింటిలోనూ గణనీయమైన పతనం నమోదైంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.5,840 మేర తగ్గగా, 22 క్యారెట్ల బంగారం ధర కూడా రూ.5 వేలకుపైగా పడిపోయింది. మరోవైపు కిలో వెండి ధర ఏకంగా రూ.25 వేల మేర తగ్గడం మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

పది రోజుల్లో పసిడి ధరలు పతనం

బంగారం ధరలు కొంతకాలంగా తీవ్ర ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో చోటుచేసుకుంటున్న పరిణామాలు దేశీయ బులియన్ మార్కెట్‌పై ప్రభావం చూపుతున్నాయి. గత పది రోజుల్లో 10 గ్రాముల 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.5,840 తగ్గింది. ఆభరణాల తయారీకి ఉపయోగించే 22 క్యారెట్ల బంగారం ధర కూడా 10 గ్రాములకు రూ.5,050కుపైగా పడిపోయింది. దీంతో కొంతకాలంగా పెరుగుతున్న బంగారం ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కొనుగోలుదారులకు కొంత ఊరట లభించినట్లయింది. అయితే నగల కొనుగోలు సమయంలో స్థానిక బులియన్ మార్కెట్ ధరలతోపాటు జీఎస్టీ, తరుగు, తయారీ ఛార్జీలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

వెండి ధరలోనూ భారీ తగ్గుదల

బంగారంతోపాటు వెండి ధర కూడా గణనీయంగా తగ్గింది. గత పది రోజుల్లో కిలో వెండి ధర రూ.25 వేల మేర పడిపోయింది. అక్టోబర్ 23న వెండి ధర ఒక్కరోజే రూ.5 వేలు తగ్గింది. ఆ తర్వాత వరుసగా ఐదు రోజులపాటు ధరలో మార్పు కనిపించలేదు. అనంతరం అక్టోబర్ 29 నుంచి 31 మధ్య కేవలం మూడు రోజుల్లోనే కిలో వెండి ధర మరో రూ.20 వేలు తగ్గింది. దీంతో వెండి కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల దృష్టి బులియన్ మార్కెట్‌పై పడింది.

స్పోర్ట్స్

సింధు ఖాతాలో హైలో టైటిల్

ఫైనల్‌లో కార్స్‌ఫెల్ట్‌పై ఏకపక్ష విజయం
మెన్స్ విభాగంలో విజేతగా లక్ష్యసేన్



సార్‌బ్రూకెన్ (జర్మనీ)
హైలో ఓపెన్ బ్యాడ్మింటన్ 500 టోర్నమెంట్‌లో భారత్‌కు ఒకేరోజు డబుల్ బొనాంజా. మహిళల, పురుషుల సింగిల్స్ టైటిల్స్ భారత షట్లర్లే దక్కించుకున్నారు. విమెన్స్ సింగిల్స్ టైటిల్‌ను పీవీ సింధు నెగ్గితే మెన్స్ కేటగిరీలో లక్ష్యసేన్ విజేతగా నిలిచాడు. ఈ టోర్నీలో రెండో సీడ్‌గా బరిలోకి దిగిన సింధు.. 21-12, 21-14తో డెన్మార్క్ షట్లర్ లినె కార్స్‌ఫెల్ట్‌ను వరుస గేమ్స్‌లో ఓడించి ఈ సీజన్‌లో జపాన్ ఓపెన్ తర్వాత రెండో టైటిల్‌ను తన ఖాతాలో వేసుకుంది. 39 నిమిషాల్లోనే పూర్తి ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో సింధు.. ప్రత్యర్థికి కోలుకునే అవకాశమే ఇవ్వకుండా మ్యాచ్‌ను ముగించింది. తొలి గేమ్‌లో సింధు తనదైన క్రాస్ కోర్టు విన్నర్లతో 8-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. డెన్మార్క్ అమ్మాయి ర్యాలీలను పొడిగించేందుకు యత్నించినా ఆమెను నెట్‌వద్దకు తీసుకొచ్చి బోల్తా కొట్టించిన సింధు.. 17-12తో గేమ్‌ను గెలుచుకునేందుకు చేరువైంది. లినె నెట్ వద్ద పదే పదే తప్పులు చేస్తుండటంతో దానిని సద్వినియోగం చేసుకుని తొలి గేమ్‌ను నెగ్గిన ఆమె రెండో గేమ్‌నూ పెద్దగా కష్టపడకుండానే ముగించింది.

లక్ష్యకు తొలి టైటిల్

ఈ సీజన్‌లో వరుస ఓటములతో డీలాపడ్డ లక్ష్యసేన్ హైలో ఓపెన్‌లో సత్తాచాటాడు. మెన్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో అతడు 21-17, 21-10తో ప్రపంచ ఆరో నంబర్ షట్లర్ జొనాథన్ క్రిస్టీ (ఇండోనేషియా)ను ఓడించి ఈ ఏడాది తొలి బీడబ్ల్యూఎఫ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఈ టోర్నీలో సేన్‌కు ఇది రెండో టైటిల్ కావడం విశేషం. తద్వారా హైలో ఓపెన్‌ను రెండుసార్లు గెలుచుకున్న భారత షట్లర్‌గా అతడు రికార్డులకెక్కాడు.

క్రికెట్‌లో తదుపరి పోరుకు
భారత్ సిద్ధం

-న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌పై టీమిండియా దృష్టి
-నవంబర్ 4 నుంచి ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభం
-తొలి వన్డేకు ఆక్లాండ్ వేదిక
-విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ప్రదర్శనపై అభిమానుల్లో ఆసక్తి



న్యూఢిల్లీ
క్రికెట్‌లో తదుపరి పోరుకు భారత జట్టు సిద్ధమవుతోంది. న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ముగియడంతో ఇప్పుడు వన్డే సమరంపై దృష్టి సారించనుంది. నవంబర్ 4 నుంచి ఇరు జట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ప్రారంభం కానున్నట్లు అందించిన సమాచారం పేర్కొంటోంది. తొలి వన్డేకు ఆక్లాండ్ వేదిక కానుంది. ఈ సిరీస్‌లో భారత జట్టు ఎలాంటి ప్రదర్శన కనబరుస్తుందన్న ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. వన్డే సిరీస్‌లో సీనియర్ ఆటగాళ్ల ప్రదర్శన కీలకంగా మారనుంది. ముఖ్యంగా విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఆటతీరుపై అభిమానులు ప్రత్యేక ఆసక్తి చూపుతున్నారు. వీరిద్దరి అనుభవం జట్టుకు ఎంతవరకు ఉపయోగపడుతుందన్నది చర్చనీయాంశంగా మారింది. కీలక సమయాల్లో పరుగులు సాధించడం, ప్రత్యర్థి బౌలర్లపై ఒత్తిడి పెంచడం వంటి అంశాలు భారత జట్టు విజయావకాశాలను ప్రభావితం చేయనున్నాయి. మరోవైపు న్యూజిలాండ్ జట్టును తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. సొంత పరిస్థితుల్లో ఆడే ఆ జట్టు భారత జట్టుకు గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమష్టిగా రాణించిన జట్టుకే విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయి. దీంతో ఇరు జట్ల మధ్య పోరు ఆసక్తికరంగా సాగనుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే, ఈ సిరీస్‌కు సంబంధించిన మ్యాచ్‌ల తేదీలు, వేదికలు, జట్ల వివరాలను అధికారిక షెడ్యూల్‌తో ధ్రువీకరించాల్సి ఉంది. ముఖ్యంగా నవంబర్ 4న ఆక్లాండ్‌లో తొలి వన్డే జరగనుందన్న సమాచారాన్ని అధికారిక ప్రకటన ఆధారంగా నిర్ధారించుకోవాలి.

హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్.. భారత్‌కు నాలుగో విజయం

-మలేషియాపై 4-2 గోల్స్‌తో టీమిండియా ఘన విజయం
-వరుసగా నాలుగు విజయాలతో భారత జట్టు జోరు
-ఇప్పటికే సెమీఫైనల్ బెర్తు ఖరారు
-కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో అదరగొట్టాడు
-3, 33, 58వ నిమిషాల్లో గోల్స్ నమోదు
-సుఖ్‌జీత్ సింగ్ ఖాతాలో మరో గోల్
-మలేషియా తరపున అఖీముల్లా, సిల్వరిసు చెరో గోల్
--లీగ్ దశలో అజేయంగా భారత్ ప్రస్థానం



జలంధర్:
ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు విజయపరంపర కొనసాగుతున్నది. వరుసగా మూడు విజయాలతో ఇప్పటికే సెమీఫైనల్ బెర్తును ఖరారు చేసుకున్న హర్మన్‌ప్రీత్ సింగ్ సేన.. లీగ్ దశలో ఆదివారం జరిగిన నాలుగో మ్యాచ్‌లోనూ సత్తా చాటింది. మలేషియాతో జరిగిన పోరులో 4-2 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించింది. భారత జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఆరంభం నుంచే ప్రత్యర్థి రక్షణశ్రేణిపై ఒత్తిడి పెంచాడు. మ్యాచ్ మూడో నిమిషంలోనే తొలి గోల్ నమోదు చేసి భారత్‌కు ఆధిక్యాన్ని అందించాడు. అయితే 25వ నిమిషంలో అఖీముల్లా గోల్‌తో మలేషియా స్కోరును సమం చేసింది. దీంతో తొలి అర్ధభాగంలో ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. రెండో అర్ధభాగంలోనూ భారత ఆటగాళ్లు దూకుడు కొనసాగించారు. 33వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ మరో గోల్ సాధించి జట్టును ముందంజలో నిలిపాడు. 43వ నిమిషంలో సుఖ్‌జీత్ సింగ్ అద్భుతమైన ఫీల్డ్ గోల్‌తో భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచాడు. మ్యాచ్ ముగింపు దశలో 58వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ తన మూడో గోల్ సాధించి హ్యాట్రిక్ పూర్తి చేశాడు. చివరి నిమిషంలో సిల్వరిసు మలేషియా తరపున మరో గోల్ కొట్టినా ఫలితం మారలేదు. దీంతో భారత్ 4-2తో విజయాన్ని అందుకుని టోర్నీలో తన అజేయ ప్రస్థానాన్ని కొనసాగించింది.



ఓటీటీలోకి దుల్కర్ సల్మాన్ 'ఐ యామ్ గేమ్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



మలయాళంతో పాటు తెలుగులోనూ వరుస విజయాలతో దూసుకుపోతున్న పాన్ ఇండియా స్టార్ దుల్కర్ సల్మాన్ నటించిన తాజా చిత్రం 'ఐ యామ్ గేమ్' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక 'జియో హాట్‌స్టార్' దక్కించుకుంది. దీనికి సంబంధించి మేకర్స్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. ఒరిజినల్ వెర్షన్ మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో నవంబర్ 6 నుంచి ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది.గతంలో 'ఆర్డీఎక్స్' వంటి బ్లాక్‌బస్టర్ సినిమాను తెరకెక్కించిన యువ దర్శకుడు నహాస్ హిదాయత్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. గ్యాంబ్లింగ్ మరియు ఫాంటసీ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో హాలీవుడ్ స్టైల్ మేకింగ్‌తో రూపొందిన ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్ నటన, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. థియేటర్లలో మంచి విజయాన్ని అందుకున్న ఈ థ్రిల్లర్ మూవీ ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో దుల్కర్‌సల్మాన్ సరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించగా.. ఆంటోనీ వర్గీస్, మైస్కిన్, కథిర్, వినయ్ ఫోర్ట్, సంయుక్త విశ్వనాథన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. వేఫరర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై స్వయంగా దుల్కర్ సల్మాన్ ఈ సినిమాను నిర్మించగా, టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జేక్స్ బిజోయ్ అందించిన సంగీతం ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలిచింది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ అయిన ప్రేక్షకులు నవంబర్ 6 నుంచి జియో హాట్‌స్టార్‌లో వీక్షించవచ్చు.

ఆ రాజకీయ నాయకుడి బయోపిక్‌లో బ్యూటీ క్వీన్..



సౌతిండియన్ బ్యూటీ త్రిష కృష్ణన్ వెండితెరపై కనిపించి చాలా రోజులు అవుతోంది. అయితే ఇటీవలి కాలంలో ఆమె సినిమాల గురించికాకుండా ఇతర విషయాలతో తరచూ వార్తల్లో నిలుస్తున్నారు. ముఖ్యంగా సీఎం విజయ్ తో త్రిష ప్రేమలో ఉన్నారని, పెళ్లి కూడా చేసుకుంటారన్న వార్తలు ఆ మధ్యన హాట్ టాపిక్ గా మారాయి. ఈ సంగతి పక్కన పెడితే.. ఇప్పుడు త్రిష పేరు మరోసారి మార్మోగుతోంది. అదేంటంటే. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నటుడు ఎం.జి. రామచంద్రన్ జీవితం ఆధారంగా ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ బయోపిక్‌లో, మాజీ ముఖ్యమంత్రి జయలలిత పాత్రను త్రిష పోషించనున్నారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. 'పురచీ తలైవర్ ఎంజీఆర్' అనే పేరుతో తెరకెక్కుతున్న ఈ బయోపిక్‌లో ఎంజీఆర్ సినీ జీవితం, అలాగే రాజకీయ జీవితంలోనూ ఆయన ఎదుర్కొన్న ఆటు పోట్లను చూపించనున్నారు. కాగా ఎంజీఆర్ వ్యక్తిగత, రాజకీయ జీవితంలో జయలలితది కీలక పాత్ర. ఆమె కూడా వెండితెరపైనా ఆపై రాజకీయ రంగంలోనూ సత్తా చాటారు. దేశంలోనే అత్యంత ప్రభావవంతమైన నాయకురాలిగా ఎదిగారు. ఈ క్రమంలో సవాళ్లతో కూడిన ఈ పాత్ర కోసం త్రిషను ఎంపిక చేసేందుకు చిత్ర బృందం చర్చలు జరుపుతోందని అంటున్నారు.ఈ బయోపిక్‌లో ఎంజీఆర్, జయలలిత మాత్రమే కాకుండా, సి.ఎన్. అన్నదురై, ఎం. కరుణానిధి వంటి తమిళనాడు రాజకీయాల్లోని ప్రముఖులు కూడా కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఎంజీఆర్ పాత్రను జె.ఎం. బషీర్ పోషిస్తున్నారు. చెన్నైలోని రామపురంలో త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. త్రిష జయలలిత పాత్రను అంగీకరిస్తే, సినిమాపై అంచనాలు రెట్టింపు అవుతాయనడంలో సందేహం లేదు. అయితే, ఈ నటీనటుల ఎంపికకు సంబంధించి చిత్ర బృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన ఏదీ రాలేదు. చర్చలు తుది దశలో ఉన్నాయి, ఈ శక్తివంతమైన పాత్రకు త్రిష అంగీకరిస్తుందో లేదో వేచి చూడాలి. ఇక ఇందులో నటించే ఇతర నటీనటులు, సాంకేతిక వర్గం, చిత్ర నిర్మాణ సంస్థ, నిర్మాత,దర్శకుడు తదితర వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. ఇక ఇప్పటికీ దక్షిణ భారత చిత్ర పరిశ్రమలో త్రిషకు మంచి డిమాండ్ ఉంది. మెగాస్టార్ చిరంజీవి, కమల్ హాసన్, అజిత్ కుమార్, వంటి స్టార్ నటులతో కలిసి ఆమె స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. చిరంజీవితో కలిసి ఆమె నటించిన విశ్వంభర సినిమా షూటింగ్ ఇప్పటికే దాదాపు పూర్తయ్యింది. త్వరలోనే ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చే ఛాన్స్ ఉంది.

'ఆర్‌సీ 17'లో నాయికగా సాత్విక వీరవల్లి ?



రామ్‌చరణ్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. 'రంగస్థలం' వంటి బ్లాస్‌బస్టర్ హిట్ తర్వాత వీరిద్దరూ కలిసి చేస్తున్న ఈ సినిమాపై ఇప్పటికై భారీ హైప్ క్రియేట్ అయింది. నేడు ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభం కానుంది. 'ఆర్‌సీ 17' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం తెరకెక్కనుంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ సినిమాలో రామ్‌చరణ్ సరసన కథానాయికగా నటించేది ఎవరన్నది ఆసక్తికరంగా మారింది.గతకొంతకాలంగా బాలీవుడ్ భామలు సారా అర్జున్, అనీత్ పడ్డా పేర్లు వినిపించాయి. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రంలో తెలుగమ్మాయి సాత్విక వీరవల్లి కథానాయికగా ఖరారైందని తెలిసింది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవుతున్నదీ భామ. తొలి చిత్రం విడుదల కాకముందే ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లో ఆమెను కథానాయికగా ఎంపిక చేయడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంలో నిజానిజాలెంటో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

అదే జీవితం కాదు!

సోషల్‌మీడియా ద్వారా బయటికొచ్చే కొన్ని విషయాల ఆధారంగా వ్యక్తులపై అభిప్రాయాలు ఏర్పరచుకోవద్దని, తెరవెనక ఏం జరిగిందో తెలుసుకోకుండా ప్రతీ విషయాన్ని నెగెటివ్ కోణంలో చూడటం మానుకోవాలని కథానాయిక అనుపమ పరమేశ్వరన్ కోరింది. ఈ మేరకు ఈ భామ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది.కేవలం సోషల్‌మీడియానే జీవితం కాదని, దానికి అవతల వ్యక్తులు ఎన్నో బాధ్యతలు, సమస్యలతో ఒత్తిడికి గురువుతుంటారని ఆమె వ్యాఖ్యానించింది. 'సోషల్‌మీడియాలో అభిమానులతో నిజాయతీగా ఉంటా ను. అయితే నా మానసిక ప్రశాంతతను కోల్పోయే ఎలాంటి చర్యల్ని నేను అనుమతించను. కొందరు అభిమానులు తమ కామెంట్లకు స్పందించడం లేదని, రీప్లై ఇవ్వడం లేదని అంటుంటారు. ఈ పద్ధతిని మానుకోవాలి' అని అనుపమ పరమేశ్వరన్ తన పోస్ట్‌లో పేర్కొన్నది. ప్రస్తుతం తెలుగులో ఈ భామ 'భోగి' చిత్రంలో కథానాయికగా నటిస్తున్నది.

మోక్షజ్ఞ డెబ్యూ మూవీలో కాజోల్..

బాలకృష్ణతో కలిసి కీలక పాత్రలో కనిపించనున్నారా?



నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న యువ కథానాయకుడు మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశంపై రోజుకో ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. మోక్షజ్ఞ తొలి సినిమాకు దర్శకుడు వశిష్ఠ దర్శకత్వం వహించనున్నారనే ప్రచారం ఇప్పటికే అభిమానుల్లో అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రంలో నందమూరి బాలకృష్ణ కూడా ఓ కీలక పాత్రలో కనిపించనున్నారని సమాచారం. తాజాగా ఈ ప్రాజెక్టులోకి బాలీవుడ్ సీనియర్ నటి కాజోల్ పేరు తెరపైకి రావడం మరింత ఆసక్తిని కలిగిస్తోంది.ఈ చిత్రంలో కాజోల్ ఓ ముఖ్యమైన పాత్ర పోషించనున్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా కథలో కీలకమైన ఫ్లాష్‌బ్యాక్ సన్నివేశాల్లో ఆమె కనిపించనున్నారని టాక్. బాలకృష్ణతో కలిసి ఆమెకు సంబంధించిన సన్నివేశాలు ఉండవచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే కాజోల్ నటనపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కాబట్టి ఈ వార్తలో నిజానిజాలు తెలియాలంటే చిత్రబృందం స్పందించే వరకు వేచి చూడాల్సిందే. మరోవైపు ఈ సినిమాలో కథానాయికగా బాలీవుడ్ నటి రాషా తడానీ పేరు కూడా వినిపిస్తోంది. ఆమెను మోక్షజ్ఞ సరసన ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాషా తడానీ ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె కావడంతో ఈ వార్తపై కూడా ఆసక్తి నెలకొంది. అయితే ఆమె ఎంపిక కూడా ఇంకా అధికారికంగా ఖరారు కాలేదు. మోక్షజ్ఞను సాధారణ మాస్ కథతో కాకుండా, ఓ విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులకు పరిచయం చేయాలని బాలకృష్ణ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అందుకే వశిష్ఠను దర్శకుడిగా ఎంచుకున్నారనే చర్చ సాగుతోంది. ఈ సినిమా భారీ సామాజిక కల్పిత కథా నేపథ్యంలో తెరకెక్కనుందని సమాచారం.పలు కాలాలకు సంబంధించిన కథాంశాలు, పునర్జన్మల నేపథ్యం, అద్భుతమైన దృశ్యాలు, భారీ దృశ్య ప్రభావాలు ఈ చిత్రంలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కథలో గతం, వర్తమానం మధ్య ఆసక్తికరమైన అనుసంధానం ఉంటుందని కూడా ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ నిజమైతే మోక్షజ్ఞ తొలి సినిమానే భారీ స్థాయిలో రూపొందే అవకాశముంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com